


3 లో..

## మారుతి స్విఫ్ట్‌లో సిఎన్‌జి ఆవిష్కరణ

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక




3 లో..

## రూ.7,390కే బ్యాంకాక్‌కు విమానయానం

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, శనివారం 14-09-2024 సంపుటి : 15 సంచిక : 83, పేజీలు 12 వెల : 4/-

# రెడ్డి ల్యాబ్స్ రూ. 5 కోట్లు, బాలకృష్ణ రూ.50 లక్షల విరాళం

- తెలంగాణ వరద బాధితుల కోసం ఇస్తున్నట్లు ప్రకటన
- తేజస్విని అభినందించిన రేవంత్



హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50 లక్షల రూపాయల విరాళం అందించారు. బాలకృష్ణ తరపున వారి కూతురు తేజస్విని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి విరాళం అందించిన వారిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు..ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5కోట్లు విరాళంగా అందించారు డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్ ను డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి అందజేశారు.

# మానవీయ కోణంలో వరద సాయం చేయండి

## కేంద్ర బృందంతో రేవంత్




హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

మానవతా దృక్పథంతో వరద సాయం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వరద పరిశీలన బృందానికి విజ్ఞప్తి చేశారు.. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరద నష్టం అంచనాకు జాతీయ విపత్తు నిర్వాహణ సంస్థ అడ్వయిజర్ కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని కేంద్ర బృందం క్షేత్ర స్థాయి పర్యటన పూర్తి చేసుకుని నేడు రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి తో భేటి అయింది.. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, పొంగులేటి వరద నష్టంపై కేంద్ర బృందంతో చర్చించారు. పంట నష్టం, ఆస్తుల విధ్వంసం వంటి వివరాలను కేంద్ర బృందానికి నివేదించారు ఇటీవల కాలంలో సంభవించిన వరదలకు తెలంగాణ రాష్ట్రం తీవ్రస్థాయిలో నష్టపోయిందని బృందానికి గణాంకాలతో సిఎం వివరించారు. భారీ వర్షాలకు ప్రధాన రహదారులు, కాలనీలు జలమయమయ్యాయని, . అనేక ఇళ్లు నీటిలో మునిగిపోయి ప్రజలు నిరాశ్రయులయ్యారని పేర్కొన్నారు. ఇండ్లు , పంటలు నష్టపోయి ఆర్థికంగా నష్టపోయారన్నారు. అన్నీ కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధితులకు మానవీయ కోణంలో కేంద్రం పెద్ద మొత్తంలో సాయం చేసి ఆదుకోవాలని రేవంత్ కేంద్ర బృందాన్ని కోరారు..

# రోడ్ల మరమ్మతులపై దృష్టి పెట్టండి..

### అధికారులకు చంద్రబాబు ఆదేశం ..

అమరావతి నీలగిరి వార్త ప్రతినిధి




వర్షాలు.. వరదలతో ధ్వంసమైన రోడ్ల మరమ్మతులపై దృష్టి సారాలించాలని ఆదేశించారు ముఖ్యమంత్రి చంద్రబాబు . అమరావతి సచివాలయంలో నేడు ఆయన జు ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ, వరదలకు ధ్వంసమైన రోడ్ల మరమ్మత్తులపై దృష్టి సారించాలన్నారు.. మొత్తం ఎన్ని కిలో మీటర్ల మేర రోడ్లు దెబ్బ తిన్నాయనే విషయంపై ఆరా తీశారు.. దీనికి రాష్ట్రవ్యాప్తంగా 4 వేల కిలో మీటర్లకు పైగా రోడ్లు దెబ్బ తిన్నాయన్న సీఎం దృష్టికి తీసుకెళ్లారు అధికారులు.. దీంతో ప్రాధాన్యాతల వారీగా దెబ్బతిన్న రోడ్లకు రిపేర్లు చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు..

# మదర్ డెయిరీ 'హస్త' గతం

### ఆరుకు ఆరు కాంగ్రెస్‌వే..

### సంబురాల్లో చైర్మెన్లు

### రైతుల విజయంగా అభివర్ణించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

యాదాద్రి : నీలగిరి వార్త ప్రతినిధి




ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తి సహకార సంఘం మదర్ డెయిరీ (నార్ముల్) హస్తగతం చేసుకుంది.. శుక్రవారం ఎన్నికల ఫలితాల్లో ఆరు డైరెక్టర్లకు గాను ఆరు డైరెక్టర్లు కాంగ్రెస్ బలపర్చిన వారే విజయం సాధించారు.కాంగ్రెస్ నుంచి కల్లేపల్లి శ్రీశైలంకు 222, గుడిపాటి మధుసూదన్ రెడ్డికి 229, పుప్పాల నర్సింహులు 181, బత్తుల నరేందర్ రెడ్డి 177, బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులకు సందిల భాస్కర్ 104, కొండల్ రెడ్డి కి 110, ఒగ్గు బిక్షపతి కి 71, దొంతిరి సోమిరెడ్డికి 76 ఓట్లు వచ్చాయి. రంగారెడ్డి నుంచి మండలి జంగయ్య యాదవ్, అగ్రలా నర్సింహారెడ్డిలు భారీ మెజారిటీతో గెలుపొందారు. మదర్ డెయిరీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని, ప్రభుత్వ మద్దతుతో ముందుకు సాగుదామని, ఇది రైతుల విజయంగా ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభివర్ణించారు. బాణాసంచా కాలుస్తూ సంబురాలను జరుపుకున్నారు.

# కౌశిక్‌పై అనర్హత వేటు వేయండి..

### స్పీకర్‌కు మహిళా నేతలు వినతి



హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

మహిళలను అగౌరవపరిచే విధంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని కోరుతూ కాంగ్రెస్ మహిళా విభాగం నేతలు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కు నేడు పిర్యాదు చేశారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి ప్రవర్తించారంటూ తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు నేడు స్పీకర్ ను కలిసి పిర్యాదు పత్రాన్ని అందజేశారు..అనంతరం మహిళా నేతలు మాట్లాడుతూ.. కౌశిక్ రెడ్డిని వెంటనే డిస్క్వాలిఫై చేయకుంటే సమాజంలో మహిళలకు మరింత అవమానం జరిగే ప్రమాదం ఉందని అన్నారు.. కాగా ఇదిలా ఉంటే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలు చీర కట్టుకొని, గాజులు తొడుక్కోవాలంటూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే.

# గణేష్ నిమజ్జనానికి 25 వేల మందితో బందోబస్తు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి



గణేష్ ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇప్పటికే అనేక వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఈనెల 17న ఖైరతాబాద్ మహాగణపతితో పాటు పెద్ద సంఖ్యలో వినాయాక విగ్రహాలు నిమజ్జనాలు జరగనున్నాయి. ఇందుకోసం పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... గణేష్ నిమజ్జనానికి 25 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో గణేష్ నిమజ్జనం జరుగుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలలోపు పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ఏడాది అదనంగా 10 శాతం వినాయక విగ్రహాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అన్నిరకాల విగ్రహాలు కలిపి దాదాపు లక్ష వరకు ఉండొచ్చన్నారు. నాలుగు రోజులుగా హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు.



# రేవంత్ విసిరే రాళ్లు.. కేసీఆర్ ప్రభుత్వానికి పునాది రాళ్లు : హరీశ్‌రావు

వార్త 2లో



# ఆంధ్ర వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీవా? కౌశిక్ రెడ్డి వ్యక్తిగతమా?

వార్త 2లో



# బ్రోకర్, కోవర్టును ఊరు మీదకు వదిలారు..

### కౌశిక్‌పై గాంధీ ఫైర్

వార్త 2లో

# కేజ్రీవాల్‌కు బెయిల్..

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి



హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో సీబీఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజ్రీ రెండు వేర్వేరు పిటిషన్లు వేసిన విషయం తెలిసిందే. దీనిపై ఈ నెల 5న విచారణ చేపట్టిన న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు రెండు పిటిషన్లపైనా జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది.

# తెలుగు రాష్ట్రాలకు రెండు కొత్త వందేభారత్ రైళ్లు : కేంద్రమంత్రి

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

తెలుగు ప్రజలకు ప్రధాని మోడీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోడీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ హైదరాబాద్, దుర్గ్ విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి.



# బ్రోకర్, కోవర్టును ఊరు మీదకు వదిలారు..

## కౌశిక్‌పై గాంధీ ఫైర్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

"నేను ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నా.. కేసీఆర్‌ను కలిసేది నా వ్యక్తిగత విషయం. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు" అంటూ శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూన... జూనియర్ ఎమ్మెల్యే.. సీనియర్ సభ్యుడిని దుర్భాషలాడారన్నారు. తన మాట్లాడటానికి బీఆర్ఎస్‌లో ఎవరూ లేరా అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏమైనా పదవి ఇచ్చిందా? అని ప్రశ్నించారు.కౌశిక్‌రెడ్డి రౌడీయిజం చేయడం దేనికి అని నిలదీవారు. కౌశిక్‌రెడ్డి గతంలోనూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. మహిళలను అవమానించేలా కౌశిక్‌రెడ్డి మా ట్లాడారన్నారు. మహిళలను అవమానించేలా చీర, గాజులు గురించి కౌశిక్ మాట్లాడారని తెలిపారు. కౌశిక్‌రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని.. తీరు మార్చుకోవాలి అని హితవుపలికారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కౌశిక్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శలించారు. రెచ్చగొట్టినందునే తాను మాట్లాడాల్సి వచ్చిందన్నారు. "కేసీఆర్ అంటే నాకు గౌరవమే. కేసీఆర్ మమ్మల్ని ఆదరించి.. ఆశీర్వదించారు. కౌశిక్‌రెడ్డి వంటి చీడపురుగులు ఉంటే బీఆర్ఎస్‌కు మచ్చ. కౌశిక్‌రెడ్డి తీరుతో కేసీఆర్ గతంలో చేసిన సేవలకు చెడ్డపేరు. నోరు అదుపులోలేని మనిషిని ఊరు మీదకు వదిలేశారు" అంటూ వ్యాఖ్యలు చేశారు.

### నోరు జారింది వాస్తవమే...

కౌశిక్ రెడ్డి భాషను కేసీఆర్, హరీష్ సమర్థిస్తే తాను సమర్థిస్తానని తెలిపారు. తాను నోరు జారింది కూడా వాస్తవమే అని ఎమ్మెల్యే అంగీకరించారు. అక్రమ సంపాదనపై కౌశిక్ చేసిన ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు. కౌశిక్ వలన బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు మచ్చ వస్తోందని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి లాంటి వారి వలనే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందన్నారు. సమాజంలో సగ భాగమున్న మహిళలను చులకన చేయటం కరెక్టేనా అని కేసీఆర్ చెప్పాలన్నారు. బ్రోకర్, కోవర్టును ఊరు మీదకు వదిలారని విమర్శించారు. అమెరికా నుంచి ఫోన్లో హెచ్చరికలు రావటంతోనే.. ఈరోజు కౌశిక్ తగ్గి మాట్లాడారన్నారు. తన భాష గురించి మాట్లాడుతోన్న హరీష్.. గతంలో ఐఏఎస్, ఐపీఎస్‌లపై ఆయన మాటలను గుర్తుచేసుకోవాలన్నారు.

# కేజ్రీవాల్‌కు బెయిల్‌పై ఆప్ ఆనందం

## సత్యమేవ జయతే అంటూ...పోస్ట్

న్యూఢిల్లీ,నీలగిరి వార్త ప్రతినిధి

మద్యం విధానానికి సంబంధించిన అవకతవకల వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు బెయిల్ లభించడంపై ఆప్ హర్షం వ్యక్తం చేసింది. సత్యమేవజయతే అంటూ ఎక్స్ వేదికగా స్పందించింది. నిజానికి సమస్యలు ఎదురవ్వొచ్చు. కానీ ఓడిపోదు అని ఆప్ నేత ఆతిశీ వ్యాఖ్యానించారు. అసత్యాలు, కుట్రలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సత్యం మళ్లీ గెలిచిందని ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా అన్నారు. ఆప్ కుటుంబానికి అభినందనలు. ఇంతకాలం దృఢ వైఖరి ప్రదర్శించినందుకు ధన్యవాదాలు.ఇతర నేతలు కూడా త్వరగా విడుదల కావాలని కోరుకుంటున్నాను. అరవింద్ కేజ్రీవాల్ వంటి నిజాయతీపరుడు, దేశభక్తుడు మరొకరు లేరని రుజువైందని కేజ్రీవాల్ సతీమణి సునీత అన్నారు. ఆయన్ను అరెస్టు చేసేందుకు భాజపా ఎన్నో కుట్రలు చేసింది. ప్రజల జీవితాలను మెరుగు పర్చేందుకు కృషి చేస్తోన్న వ్యక్తిని జైల్లో పెట్టారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఇంతకంటే పాపం ఇంకోటి లేదు. ఈ రోజు నేను సుప్రీంకోర్టు, రాజ్యాంగం, బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు సెల్యూట్ చేస్తున్నాను. అబద్దాలు బయటపడ్డాయి. ఈడీ కేసులో ఆయన విడుదలను అడ్డుకోవడానికి సీబీఐ అరెస్టు చేసిందని సుప్రీంకోర్టుకు అర్థమైంది. ప్రజల ప్రార్థనలకు నేడు సమాధానం లభించిందని మనీశ్ సిసోదియా వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆప్ మరింత బలం పుంజు కుంటుంది. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా. అరవింద్ కేజ్రీవాల్‌కు స్వాగతం. సుప్రీంకోర్టు తీర్పుకాపీని పూర్తిగా చదివిన తర్వాత మా తదుపరి వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటాం. దేశంలో, ఢిల్లీలో సంతోషం కనిపిస్తోంది. హరియాణా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ పార్టీకి నాయకత్వం వహిస్తారని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా అన్నారు. సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. దీంతో జైల్ వాలా సీఎం కాస్తా.. బెయిల్ వాలా సీఎం అయ్యారు. ఢిల్లీ ప్రజలు కోరుతున్నట్టు సీఎం పదవికి ఆయన రాజీనామా చేయాలి. కాకపోతే ఆయనకు ఏ మాత్రం నైతికత కూడా లేదు కాబట్టి ఆ పని చేయరు. ఆరోపణలు వచ్చిన వ్యక్తులు రాజీనామా చేయాలని కేజ్రీవాలే చెప్పేవారు. ఇప్పుడు ఆయన ఆరు నెలలు జైల్లో ఉండి వచ్చారు. ఆయన నిందితుడి కేటగిరీలో ఉన్నారని భాజపా వ్యాఖ్యానించింది.

# రష్యాలో గూఢచర్యం ఆరోపణలు

## ఆరుగురు బ్రిటన్ దౌత్యవేత్తలను బహిష్కరణ

మాస్కో, నీలగిరి వార్త ప్రతినిధి

గూఢచర్యం ఆరోపణలతో మాస్కోలోని ఆరుగురు బ్రిటన్ దౌత్యవేత్తలను బహిష్కరించినట్లుగా రష్యా భద్రతాధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... బ్రిటన్ రాయబార కార్యాలయంలోని ఆరుగురు దౌత్యవేత్తలు రష్యాకు సంబంధించిన సైనిక, పాలనాపరమైన సమాచారాన్ని తమ శత్రు దేశాలకు చేరవేస్తున్నట్లుగా ఆధారాలు లభ్యమయ్యాయి. దీనివల్ల రష్యన్ ఫెడరేషన్ భద్రతకు ముప్పు పొంచి ఉన్నట్లుగా భావించి వెంటనే వారి అక్రిడిటేషన్లు రద్దు చేసినట్లు మాస్కో అధికారులు పేర్కొన్నారు. 'ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ రష్యా బ్రిటిష్ ఎంబసీ రాజకీయ విభాగానికి చెందిన ఆరుగురు సభ్యులు గూఢచర్యానికి పాల్పడినట్లుగా ఆధారాలు సమర్పించింది. అయితే ఇప్పటివరకు లండన్‌కు, రష్యాకు మధ్య ఉన్న స్నేహపూర్వక చర్యల కారణంగా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా దౌత్యవేత్తలను బహిష్కరించాం' అని రష్యన్ అధికారులు పేర్కొన్నారు. ఈవిషయంలో ఇతర బ్రిటన్ దౌత్యవేత్తల ప్రమేయం ఉందని తెలిస్తే వారిని కూడా బహిష్కరిస్తామని పేర్కొన్నారు. మాస్కోలోని బ్రిటీష్ రాయబార కార్యాలయం దౌత్య ఒప్పందాల గురించే కాక దేశానికి నష్టం కలిగించే గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో పాటు దేశ ప్రజలకు హాని కలిగించాలనే ఉద్దేశపూర్వక చర్యలకు ఒడిగడుతున్నట్లుగా రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై మాస్కోలోని బ్రిటన్ రాయబార కార్యాలయం నుంచి ఎటువంటి స్పందన లేదు. స్పందించలేదు.కాగా గూఢచర్యం ఆరోపణలతో రష్యా రాయబార కార్యాలయంలోని రక్షణ వ్యవహారాలను పర్యవేక్షించే ఓ అధికారిని బ్రిటన్ ఇటీవల బహిష్కరించింది. తమ దేశంలో రష్యా నిఘా కార్యకలాపాలను ఈ అధికారి పర్యవేక్షిస్తున్నారని బ్రిటన్ హోంశాఖ కార్యాలయం తెలిపింది. ఈవిషయంలో రష్యా రాయబారికి కూడా సమన్లు పంపి.. ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# ఆంధ్ర వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీవా? కౌశిక్ రెడ్డి వ్యక్తిగతమా?

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

ఎమ్మెల్యే గాంధీ నివాసానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వెళ్లారు. ఆంధ్ర వాళ్ళ ఓట్లు, డబ్బులు మాత్రమే బీఆర్ఎస్‌కు కావాలని.. అక్కడి వారితో వ్యాపారాలు కావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి ఆంధ్ర వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీవా? వ్యక్తిగతమా? అని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి కామెంట్స్‌పై బీఆర్ఎస్ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. వ్యక్తిగతమైతే కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. గతంలో మహిళా గవర్నర్ ను కించపరిచిన చరిత్ర కౌశిక్ రెడ్డికి ఉందన్నారు. గాజులు వేసుకునే మహిళల శక్తి ఏంటో కౌశిక్ రెడ్డికి చూపిస్తామన్నారు. కాంగ్రెస్‌కు ఇవ్వాల్సిన పీఏసీ పదవిని గతంలో అక్బరుద్దీన్‌కు ఎందుకిచ్చారని దానం నాగేందర్ ప్రశ్నించారు. మేము జవాబు చెబితే బీఆర్ఎస్ వాళ్ళు తట్టుకోలేరన్నారు. ఇవన్నీ చేసుకుం టూనే ఇక్కడ వరకూ వచ్చామని అన్నారు.కౌశిక్ రెడ్డి బచ్చా అని దానం నాగేందర్ విమర్శించారు. హరీష్ రావు అంటే తనకు గౌరవమని... ఆయన స్థాయిని తగ్గించుకుంటున్నారన్నారు. మరికాసేపట్లో శంభీపూర్ నివాసం నుంచి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నివాసానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ రాజు బయలుదేరునున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ నివాసానికి కాంగ్రెస్ నేతలు వెళ్లనున్నారు. కాసేపట్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఇంటికి మైనంపల్లి హనుమంతరావు సైతం వెళ్లనున్నారు. ఇప్పటికే గాంధీ నివాసానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వచ్చారు. అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు మా ఇంటికొస్తే సాదర స్వాగతం పలుకుతానని పేర్కొన్నారు. కూర్చుని బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలు మాట్లాడుకుంటామన్నారు. తనను ఆంధ్రోడన్న కౌశిక్ రెడ్డి కామెంట్స్‌కు కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు.కౌశిక్ రెడ్డి బతకటానికి వచ్చినట్లే.. తాను కూడా హైదరాబాద్ వచ్చానన్నారు. తనకు.. కౌశిక్ రెడ్డితో పోలికనా? అని ప్రశ్నించారు. తన క్రమశిక్షణ హరీష్ రావుకు తెలుసని పేర్కొన్నారు. తనను బీఆర్ఎస్ పార్టీలో చేర్పించిందే హరీష్ రావు అని తెలిపారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని పేర్కొన్నారు. గతంలో పీఏసీ పదవి కాంగ్రెస్ నేత శ్రీధర్ బాబుకు కాకుండా.. అక్బరుద్దీన్ కు ఎందుకిచ్చారని అరికెపూడి గాంధీ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ సూచించిన వారికే పీఏసీ పదవి ఇవ్వాలని ఏమీ లేదన్నారు. కౌశిక్ రెడ్డి పదే పదే తనను రెచ్చగొట్టటం వలనే స్పందించాల్సి వచ్చిందన్నారు. పిల్లిని గదిలో బంధించి కొడితే.. పిల్లి కూడా తిరగబడుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని కౌశిక్ రెడ్డి నాశనం పట్టించాడని పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నట్లు స్వయంగా సభాపతి ప్రకటించారని అరికెపూడి గాంధీ అన్నారు.

# అరెకపూడి గాంధీ ఇంటి వరకు ర్యాలీకి పిలుపు

## ఎక్కడిక్కడే బిఆర్ఎస్ నేతల హౌజ్ అరెస్ట్

## కోకాపేటలో హరీష్ రావును ఇంట్లోనే నిర్బంధం

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి



బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మొదలైన ర్చ కొనసాగుతూనే ఉంది. వరుసగా రెండోరోజూ వ్యవహారం సాగింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో పలువురు భారాస నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ ఇంటికి ర్యాలీగా వెళ్లి సమావేశం నిర్వహిస్తామని భారాస నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. కోకాపేటలోని నివాసంలో మాజీ మంత్రి హరీశ్‌రావును గృహనిర్బంధం చేశారు. గురువారం సీపీ కార్యాలయం వద్ద జరిగిన తోపులాటలో తన భుజానికి గాయమైందని.. ఆస్పత్రికి వెళ్తానని ఆయన చెప్పగా పోలీసులు నిరాకరించారు. తామే ఆస్పత్రికి తీసుకెళ్తామంటూ అడ్డుకున్నారు. హరీశ్‌రావు నివాసం లోపలికి వెళ్లకుండా మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం వారిద్దరినీ అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. మరోవైపు శ్రీనగర్ కాలనీలోని ఇంట్లో సబితా ఇంద్రారెడ్డిని, వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్టు చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును గృహనిర్బంధం చేశారు. కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే వివేకానంద నివాసం, క్యాంపు ఆఫీసు వద్ద పోలీసులు మోహరించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటి నుంచి భారాస నేతలు ర్యాలీగా బయల్దేరాలని నిర్ణయించారు. దీంతో ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి నివాసాల వద్ద కూడా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.అరెకపూడి గాంధీ నివాసానికి బయల్దేరిన కౌశిక్‌రెడ్డి, శంభీపూర్ రాజును పోలీసులు అడ్డుకున్నారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇంటికి వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని.. దానం నాగేందర్‌ను ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. అక్కడికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోకాపేటలోని హరీష్ రావు నివాసంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. ఆయనను కలవడానికి వస్తున్న బీఆర్ఎస్ నేతలను ఎవరినీ అనుమతించడం లేదు. మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్సీ శంభీపూర్ నివాసానికి బయలుదేరిన మల్లారెడ్డిని ఇంటి వద్దనే పోలీసులు అడ్డుకున్నారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలువురు బీఆర్ఎస్ నేతలను అరెస్టులు చేశారు. హైదరాబాద్ వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేశారు. కరీంనగర్ నగర అధ్యక్షుడు హరిశంకర్, జగిత్యాల మాజీ జెడ్పీ ఛైర్మన్ భర్త సురేష్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రవీణ్‌లను అరెస్టులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా, బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, వారి అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ విసిరే రాళ్లు.. కేసీఆర్ ప్రభుత్వానికి పునాది రాళ్లు : హరీశ్‌రావు

హైదరాబాద్ :నీలగిరి వార్త ప్రతినిధి

ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాళ్ల దాడులకు భయపడుతారు అనుకుంటున్నావేమో.. పోరాటాలు తమకు కొత్తేం కాదు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కోకాపేట్‌లోని తన నివాసంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి నగ్నంగా బయటప డ్డారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు మొట్టికాయకలు వేసింది. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారా..? లేదంటే సుమోటోగా కేసు టేకాఫ్ చేకాఫ్ చేస్తామని కోర్టు చెప్పింది. దాన్నుంచి దృష్టి మరల్చడానికి కౌశిక్ రెడ్డి మీద దాడి చేయించి కుట్ర చేస్తున్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ టాక్టిక్స్ చేస్తుంటారు. ఒక సమస్య నుంచి తప్పించుకునేందుకు కొత్త సమస్యలను సృష్టిస్తారు. ఆరు గ్యారెంటీల అమలు గురించి మాట్లాడితే.. దాన్ని మరిపించేందుకు ఒక డ్రామా చేస్తారు. రుణమాఫీపై పోరాడితే హైడ్రా అని ఒక డ్రామా పెట్టిండు. ఖమ్మం వెళ్లి కాంగ్రెస్ ఫెయిల్యూర్‌ను ఎండగడితే రాళ్ల దాడి చేయించారు. పార్టీ ఫిరాయింపుల మీద హైకోర్టు మొట్టికాయలు వేస్తే పీఏసీ నియామకం చేసి డైవర్షన్ చేసిండు. రైతుబంధు ఎందుకు ఇస్తావలే అని అడిగితే కాళేశ్వరం లీక్ అయిందని డ్రామాలు ఆడుతారు. ఎన్ని డ్రామాలు ఆడినా తెలంగాణ ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధి కడుతారని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### మాకేం పోరాటాలు, ఉద్యమాలు కొత్త కాదు..

రాళ్లతో దాడులు చేయిస్తే భయపడుతారు అని అనుకుంటున్నావేమో.. మాకేం పోరాటాలు, ఉద్యమాలు కొత్త కాదు.. అరెస్టులు అంతకంటే కొత్తకాదు. 14 ఏండ్లు కొట్లాడి జైలుకు పోయినం, లాఠీ దెబ్బలు తిన్నాం.. పదవులను త్యాగం చేసి రాష్ట్రం సాధించాం. అందుకే తెలంగాణ గురించి బాధ్యతగా ఆలోచిస్తున్నాం.

# గుడ్లవల్లేరు కాలేజీ వ్యవహారంలో సంచలనం

## రాత్రికి రాత్రే అంతా తారుమారు చేశారు

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి సంచలన వ్యాఖ్యలు

కడప, నీలగిరి వార్త ప్రతినిధి

కృష్ణా జిల్లాలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాల వ్యవహారంపై పెద్ద రచ్చే జరిగింది.. అయితే.. అలాంటిదేమీ లేదని పోలీసులు తేల్చారు.. కానీ, ఈ ఘటనపై ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.. గుండ్లవల్లేరు ఘటనలో నూటికి నూరు శాతం హిడెన్ కెమెరాలు అంశం దాగి ఉందని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి సంచలన వ్యాఖ్యలు చేశారు.. కడప నగరంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడిన ఆమె.. రెండు షవర్లను చీకట్లో పోలీసులు ఎత్తుకెళ్లడంపై తమకు అనుమానాలు ఉన్నాయన్నారు.. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బెదిరించడం.. తెల్లారేసరికి పరిస్థితులు మారుతాయి అనడం.. అనుమానాలకు తావిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. అయితే గుండ్ల వల్లేరు ఘటనలో ఎటువంటి హిడెన్ కెమెరాలు లేవని పోలీసులు అంటుంటే మహిళా కమిషన్ చైర్‌పర్సన్ మాత్రం నూటికి నూరు శాతం హిడెన్ కెమెరాలు అంశం దాగి ఉంది అనడం సంచలనంగా మారింది. కాగా, ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. తొలిసారి సీఈఆర్‌టీ సేవలను ఉపయోగించారు.. పోలీసు బృందాల దర్యాప్తు అప్డేట్స్ పై ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.. కళాశాలలో పోలీసులు నేరుగా చేసిన దర్యాప్తులో ఎటువంటి స్పై కెమెరాలు గుర్తించలేదని ఆయన స్పష్టం చేశారు.. క్రిమినల్ కేసుల్లో ఏపీలో తొలిసారిగా ఢిల్లీకి చెందిన కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ సేవలు వినియోగించాం. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల అనుమానాలు నివృత్తి చేశాం.. కళాశాల వ్యవహారంపై ముగ్గురు ఐజీలు దర్యాప్తు చేశారు.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిష్పక్షపాతంగా పోలీసుల విచారణ జరిగిందన్నారు.. హాస్టల్ వాష్ రూమ్‌ల్లో కెమెరాలు ఏర్పాటు చేశారంటూ ఆరోపణలు వచ్చిన వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేశాం. విద్యార్థులు, స్త్రీ శిశు సంక్షేమ, పోలీసు బృందాల సమక్షంలో? ఆరోపణలు వచ్చిన వెంటనే హాస్టల్ వాష్ రూమ్‌ల్లో తనిఖీలు చేశాం అని ఐజీ అశోక్ కుమార్ అన్నారు..

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# రెండు ప్రపంచాలు

నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణలు భూగోళాన్ని రెండు ప్రపంచాలుగా విడగొట్టిన తీరును, ధనిక-పేదల మధ్య అంతరాలను పెంచిన వైనాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) తాజాగా విడుదల చేసిన 'ప్రపంచ వాణిజ్య నివేదిక-2024' అద్దం పట్టింది. డబ్ల్యుటిఓ ఆవిర్భవించిన తరువాత గత 30 ఏళ్ల కాలంలో (1995-2023) సాధించిన అభివృద్ధిని వివరించడం ఈ నివేదిక లక్ష్యం! దానికనుగుణంగానే నివేదిక నిండా గణాంకాలను ఏకరవు పెట్టారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల మీద నయానా-భయానా రుద్దిన సరళీకరణ ఆర్థిక విధానాలు సత్ఫలితాలను ఇచ్చాయని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే, నిజాన్ని



దాచిపెట్టలేకపోయారు. పెట్టుబడిదారీ విధానం అమలులో అనివార్యంగా మారే సంక్షోభాలు, అవి సృష్టించే సంక్లిష్ట పరిస్థితులను ప్రస్తావించక తప్పని స్థితి! దేశాల మధ్య అంతరాలనే కాదు, ఆ దేశాల్లోని ప్రజల మధ్య పెరుగుతున్న ఆర్థిక అసమానతల్ని పేర్కొనక తప్పలేదు! 'ద్రవ్యోల్బణాన్ని సవరించిన తరువాత ప్రపంచ తలసరి ఆదాయం ఈ 30 ఏళ్ల కాలంలో 65 శాతం పెరిగింది. తక్కువ, మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థల ఆదాయం రెండు నుండి మూడు రెట్లు పెరిగింది. ఇది వివిధ దేశాల్లో పేదరికాన్ని తగ్గించింది. విద్యను, ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది' అని ప్రారంభంలో నివేదిక పేర్కొంది. ఇటువంటి మాటల గారడితో నింపివేసినప్పటికీ, 'అనేక దేశాల్లో ఆదాయ పంపిణీలో తీవ్ర అసమానతలు ఉన్నాయి.' ప్రపంచ వ్యాప్తంగా 71.2 కోట్ల ప్రజానీకం ఇంకా తీవ్ర దారిద్ర్యంలో మగ్గుతున్నారు', 'కోవిడ్ సమయంలో కొందరి ఆదాయం అనూహ్యంగా పెరిగింది' అన్న వ్యాఖ్యలు అసలు వాస్తవాన్ని బట్టబయలు చేస్తున్నాయి. ఉదారవాద ఆర్థిక విధానాల అమలుతో తక్కువ, మధ్య ఆదాయ దేశాల తలసరి ఆదాయం గణనీయంగా పెరగిందని చెప్పిన డబ్ల్యుటిఓ 2009వ సంవత్సరం తరువాత జిడిపి తగ్గుదల, నిరుద్యోగం, పేదరికం పెరగడం వంటి ప్రతికూల ఫలితాలకు మాత్రం తొలుత ఆర్థిక సంక్షోభాన్ని, ఆ తరువాత కరోనాను కారణంగా చూపింది.

'స్వేచ్ఛా వాణిజ్యం ప్రపంచ వ్యాప్తంగా సమ్మిళిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించింది. పేదరికాన్ని నివారించడంలో కీలక పాత్ర పోషించింది. అయినా, అనేకమంది వ్యక్తులు, ప్రాంతాలు, వ్యవస్థలు ఈ విధానం నుండి ప్రయోజనం పొందలేకపోతున్నారు' అని పేర్కొంది. అంతేకాదు, ప్రపంచ జనాభాలో 13 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మధ్య ప్రాచ్య దేశాలను లీస్ట్ డెవలప్డ్ కంట్రీస్ (ఎల్.డి.సి)లుగా పేర్కొనడంతో పాటు ఈ దేశాల్లో అంతరాలు తగ్గడానికి బదులుగా మరింతగా పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గుతోందని పేర్కొంది. కొన్ని ఆసియా దేశాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని తెలిపింది. ఉన్న మాట అంటే ఉలుకెక్కువ అన్నట్టు ఈ విషయాలనే చెబుతూ, ప్రజల కష్టాలకు, కడగళ్లకు కారణం వివరిస్తూ, పరిష్కార మార్గాన్ని చూపుతున్న వారిని తప్పుడు ప్రచారం చేస్తున్నవారిగా చిత్రీకరించడానికి డబ్ల్యుటిఓ ప్రయత్నించింది. 'ఈ విధానాలు పేద దేశాలకు, పేద ప్రజలకు వ్యతిరేకం. ఇవి కొన్ని దేశాల, కొందరు వ్యక్తుల లాభాలను మాత్రమే పెంచుతాయి. కోవిడ్ సమయంలో అనుభవించిన కష్టాలకూ ఇవే కారణం' అని ప్రపంచీకరణను వ్యతిరేకించే కొందరు 'అదే పనిగా ప్రచారం చేస్తున్నారు' అని నివేదికలో డబ్ల్యు.టి.ఓ పేర్కొంది. పెరుగుతన్న అసమానతల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తమవుతున్న వ్యతిరేకతను అధిగమించడానికి ఇప్పటిదాకా వ్యతిరేకించిన సంక్షేమ పథకాలనే డబ్ల్యు.టి.ఓ ఏకరువు పెట్టింది.

## మారుతి స్విఫ్ట్‌లో సిఎన్‌జి ఆవిష్కరణ




న్యూఢిల్లీ :

దేశంలోనే అతిపెద్ద కార్ల విక్రయ కంపెనీ మారుతి సుజుకి అందిస్తున్న స్విఫ్ట్‌లో తాజాగా సిఎన్‌జి వేరియంట్‌ను ఆవిష్కరించింది. గురువారం విడుదల చేసిన ఈ వాహనం ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.8.19 లక్షలుగా నిర్ణయించింది. దీంతో తమ పోర్టుపోలియోలో 14 సిఎన్‌జి మోడల్స్ అందుబాటులోకి తెచ్చినట్లయ్యిందని మారుతి సుజుకి తెలిపింది. కొత్త స్విఫ్ట్ సిఎన్‌జి వేరియంట్ 1.2 లీటర్ల జడ్ సిరీస్ డ్యూయల్ వివిటి ఇంజిన్‌తో లభిస్తుందని.. కిలో సిఎన్‌జికి 32.85 కిలోమీటర్ల మైలేజీ అందిస్తుందని వెల్లడించింది.

## ఇంధన ధరలు తగ్గొచ్చు..

### పెట్రోలియం శాఖ కార్యదర్శి అంచనా

న్యూఢిల్లీ :

అధిక ధరల దెబ్బకు ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో భారీగా పతనమైన బిజెపి ప్రభుత్వం.. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తమవుతోంది. హెచ్చు పెట్రోల్ ధరలపై ప్రజలు ఆగ్రహంతో ఉండటంతో ఉపశమనం చర్యలపై ఆలోచనలు చేస్తోందని సమాచారం. దీర్ఘకాలంలో ముడి చమురు ధరలు నిలకడగా కొనసాగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపునకు ఆయిల్ కంపెనీలు మొగ్గు చూపుతా యని పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ అన్నారు. దీంతో ఆయన ధరల తగ్గింపునపై సంకేతాలు ఇచ్చినట్లయ్యింది. చమురు ధరలు ఇటీవల మూడేళ్ల కనిష్ట స్థాయికి తగ్గాయి. అయినప్పటికీ దేశంలోని అనేక నగరాల్లో లీటర్ పెట్రోల్ ధరలు రూ.100 పైనే కొనసాగుతున్నాయి. కాగా.. త్వరలో మహారాష్ట్ర, హర్యాణ వంటి కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్ని కలు జరగనున్న నేపథ్యంలో పెట్రో ధరలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.



# మైక్రోసాఫ్ట్ 'ఎక్స్‌బాక్స్'లో 650 ఉద్యోగులపై వేటు

## ఈ ఏడాదిలో మూడో సారి ఉద్వాసనలు

న్యూఢిల్లీ :

దిగ్గజ టెక్ కంపెనీ మైక్రోసాఫ్ట్‌కు చెందిన వీడియో గేమ్స్ డివిజన్ ఎక్స్‌బాక్స్‌లో వందలాది మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారు. ఈ సంస్థ 650 మంది ఉద్యోగులపై వేటు వేయనుందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. కంపెనీ ఖర్చులను తగ్గించడానికి తోడు యాక్టివిజన్ బ్లిజార్డ్ ఇంక్‌ను 69 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తోన్న నేపథ్యంలో ఉద్వాసనలు చేపడుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు మైక్రోసాఫ్ట్‌లో మూడు సారి తొలగింపులు చేపట్టడం గమనార్హం.సిబ్బందిని తొలగిస్తున్నప్పటికీ తమ గేమ్‌లు, పరికరాలు, సేవలు రద్దు చేయడం లేదని.. స్టూడియోలను మూసివేయడం లేదని ఆ కంపెనీ పేర్కొన్నట్లు బ్లూమ్‌బర్గ్ తెలిపింది. ఈ ఏడాది జనవరిలోనూ మైక్రోసాఫ్ట్ 1,900 ఉద్యోగులకు కోత పెట్టింది. వాటిలో చాలా ఉద్యోగాలు యాక్టివిజన్ యూనిట్లు, స్టూడియోల్లోనే చోటు చేసుకున్నాయి. మరోమారు గడిచిన మేలోనూ మైక్రోసాఫ్ట్ నాలుగు స్టూడియోలను మూసివేసింది. జెనిమాక్స్‌ను 7.5 బిలియన్ డాలర్లకు స్వాధీనం చేసుకునే ప్రక్రియలో స్టూడియోలను మూసివేయడం ద్వారా అనేక మంది సిబ్బందిని ఇంటికి పంపించింది.ఇది కేవలం మైక్రోసాఫ్ట్‌లో మాత్రమే జరగడం లేదని.. గేమింగ్ పరిశ్రమలోనే ఏదో సంక్షోభానికి సంకేతమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సోనీ గ్రూపు కార్ప్‌నకు చెందిన ఇంటరాక్టివ్ సాఫ్ట్‌వేర్ ఐఎన్‌సి, ఎలక్ట్రానిక్ ఆర్ట్స్‌లోనూ ఇటీవల ఉద్యోగులకు ఉద్వాసనలు జరిగాయి. మరోవైపు మార్కి ప్రాజెక్ట్స్‌ను పూర్తిగా మూసివేశారు. గేమింగ్ రంగంలో మందగమనం వల్లే ఈ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని అంచనా.

## పిడబ్ల్యుసిలో 1800 మందికి కోత

అమెరికాలోని ఆర్థిక సేవల దిగ్గజం ప్రైస్ వాటర్ హౌస్‌కూపర్స్ (పిడబ్ల్యుసి) ఉద్యోగులకు కోత పెడుతోంది. ఆ సంస్థ 2009 తర్వాత తొలిసారి ఉద్వాసనలకు పాల్పడనుంది. అమెరికాలో దాదాపు 1800 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించేందుకు తాజాగా సిద్ధమయ్యింది. అసోసియేట్స్, మేనేజింగ్ డైరెక్టర్లు, బిజినెస్ సర్వీసులు, ఆడిట్, పన్ను విభాగాల్లో పనిచేసే ఉద్యోగులపై ప్రధానంగా ప్రభావం పడనుందని రిపోర్టులు వస్తున్నాయి. ప్రధానంగా పిడబ్ల్యుసి అడ్వైజరీ, ప్రోడక్ట్స్, టెక్నాలజీ ఆపరేషన్స్ విభాగాలపై పెను ప్రభావం పడనుందని తెలుస్తోంది. బాధితుల్లో సగం మంది అమెరికా వెలుపల పనిచేసే ఉద్యోగులేనని సమాచారం. విస్తృత పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పిడబ్ల్యుసి యుఎస్ లీడర్ పౌల్ గ్రిగ్స్ తెలిపారు.




NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

## రూ.7,390కే బ్యాంకాక్‌కు విమానయానం

### హైదరాబాద్ నుంచి డైరెక్ట్ ప్రయాణం : ఎయిర్‌ఏసియా వెల్లడి




బిజినెస్ బ్యూరో :

హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌కు డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఎయిర్ ఏషియా వెల్లడించింది. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో థారు ఎయిర్‌ఏషియా హెడ్ ఆఫ్ కమర్షియల్ తన్సితా అక్రరిత్‌పిరోమ్ మాట్లాడుతూ.. ఈ సేవలను అక్టోబర్ 27 నుంచి అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రమోషనల్ ఆఫర్‌లో భాగంగా వన్ వేలో టికెట్ ధరను రూ.7,390గా నిర్ణయించామన్నారు. అక్టోబర్ 27 నుంచి 2025 మార్చి 29లోగా ప్రయాణించడానికి వీలుంగా ఈ నెల సెప్టెంబర్ 22లోపు బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వారంలో నాలుగు విమానాలు అందుబాటులో ఉంటాయన్నారు. అదే విధంగా చెన్నరు నుంచి బ్యాంకాక్‌కు అక్టోబర్ 30 నుంచి డైరెక్ట్ సేవలను అందించనున్నామన్నారు. తద్వారా దేశంలోని రెండు ముఖ్య నగరాల నుండి ప్రయాణికులు నేరుగా థాయిలాండ్‌కు వెళ్లడానికి వీలుంటుందన్నారు.

## కార్బన్‌ను తగ్గించడమే లక్ష్యం

హైదరాబాద్ : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండిస్టీ (సిఐఐ) ఆధ్వర్యంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ 23వ ఎడిషన్ ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసిసిలో సెప్టెంబర్ 11, 12 తేదీలలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సంవత్సరం "శక్తి సామర్థ్యం ద్వారా తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు మార్పును వేగవంతం చేయడం" అనే థీమ్‌ను ఎంచుకుంది. బుధవారం జరిగిన సమావేశంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇఇ) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జాతీయ ఇంధన సామర్థ్య విధానాలు, కార్యక్రమాలపై తన అభిప్రాయాలను తెలిపారు. సుస్థిర ఇంధన విధానాలను నడపడంలో పరిశ్రమలు కీలక పాత్ర పోశిస్తాయన్నారు. కర్బన ఉద్గార లక్ష్యాలను సాధించడంలో శక్తి సామర్థ్యాలు కీలక పాత్ర పోశిస్తాయన్నారు. ఈ సమ్మిట్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, ప్రధాన సంస్థల నుండి 2000 మంది ప్రతినిధులు పాల్గంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

# తండ్రిని మించిన తనయుడు“కందుల విగ్నేష్ రెడ్డి”

వరద బాధితులకు అండగా : కందుల విగ్నేష్ రెడ్డి

సుమారుగా లక్ష మందికి నిత్యావసరాల కిట్లతో చేయూత...

తండ్రి “ నాడు “వెలుగొండ బాధితుల అండగా నిలవగా...

“ నేడు “ తనయుడు విజయవాడ వరద బాధితులకు అండగా నిలువగా....







బ్యూరో ఇంచార్జ్ : నీలగిరి వార్త

ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు ఇబ్బందుల్లో ఉన్న వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేష్ రెడ్డి అండగా నిలిచారు.వివరాల్లోకెళ్తే ఆంధ్రప్రదేశ్‌లో భారీవరదలు విలయతాండవం చేశాయి. వర్షాలు తగ్గినప్పటికీ ప్రజలు ఇంకా వరద నీటిలోనే మగ్గాల్సిన దుస్థితి ఏర్పడింది.బుడమేరు వాగు ఉగ్రరూపానికి విజయవాడ మొత్తం కకావికలమైంది. ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో నడుము పై వరకు వరద నీళ్లు ఉండటంతో.. జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.తాగే నీళ్ల నుంచి మొదలు..ప్రతిదానికి ప్రభుత్వంపైనే ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది.ప్రభుత్వం ఇస్తున్న ఆహార పొట్లాలకు ప్రజలు ఎగబడుతున్నారంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక హెలికాప్టర్ల ద్వారా ఇచ్చే ఆహారం చాలా వరకు బురద పాలవుతుండటం శోచనీయం.ఇలాంటి పరిస్థుతులు కేవలం విజయవాడలోనే కాదు.. వరద ప్రభావిత ప్రాంతాలన్నింటిలో దాదాపు ఇలాగే ఉంది.అయితే వరద బాధితులకు అండగా ఉండేందుకు కందుల విగ్నేష్ రెడ్డి బాధితుల కష్టాలను చూసి చలించిపోయారు. బాధితులకు వెంటనే తనవంతుగా సహాయం చేయాలని సంకల్పించిన ఆయన సుమారు లక్ష మంది వరద బాధితులకు నిత్యవసర సరుకుల కిట్లుతయారు చేయించి అందించారు.ఒక్కో కిట్‌లో 10 కిలోల బియ్యం,అరకిలో కందిపప్పు,చక్కర,బెల్లం, చింతపండు,నూనె,ప్లేట్,గ్లాస్ వంటి 18 నిత్యావసరాల వస్తువులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లతో కలిసి స్వయంగా బాధితులకు అందజేయడం గర్వకారణం గా భావించవచ్చు అంటూ సామాజిక మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## ఈ నెల 18న ఏపీ కేబినేట్ సమావేశం

కొత్త మద్యం పాలసీ పై ప్రకటన..





బ్యూరో ఇన్చార్జి : నీలగిరి వార్త

చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ నెల 18వ తేదీన ఏపీ కెబినెట్ భేటీ ఉంటుందని అధికారిక ప్రకటన వచ్చింది.వరద నష్టం,బుడమేరు పటిష్టత,ఆపరేషన్ బుడమేరు,సీఆర్డీఏ పరిధిలో నిర్మాణాలు,కొత్త మద్యం పాలసీ వంటి అంశాల పై ఈ కేబినేట్ లో చర్చ జరుగనుంది.ఇక కొత్త మద్యం పాలసీ ఈ కేబినేట్ లో నిర్ణయం తీసుకుంటే%ా% ఏపీలో మద్యం ధరలు చాలా వరకు తగ్గుతాయని ప్రజలు భావిస్తున్నారు. అంతేకాకుండా నాణ్యమైన మద్యం కూడా వస్తుందన్న ఆశాభావంతో ఏపీలో మద్యం ప్రియులు ఎదురుచూస్తున్నారు.

## సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేయనున్న గుత్తేదారులు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి ఏరియాలో సూపర్వైజర్ గా ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ గుత్తాదారులు వాపోతున్నారు. కంపనీలో ఉద్యోగిగా ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా పలువురి పేర్లతో టెండర్లు సొంతం చేసుకొని నాణ్యత లేని పనులు చేస్తున్నట్లు కాంట్రాక్టర్లు ఆరోపించారు. గుత్తాదారులు చేసిన పనులకు తనకు పర్సనంటేజ్ ఇవ్వాలని వేధిస్తూ బిల్లుల విషయంలో కాలక్షేపం చేస్తున్నట్లు ఈ విషయం పై హైదరాబాద్, కొత్తగూడెంలోని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మరోవైపు కార్మికుల నుండి సైతం ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏళ్ల తరబడి ఒక్కేచోట అన్ని డిపార్ట్మెంట్ లలో పాతుకుపోయిన సింగరేణి ఉద్యోగులను బదిలీ చేసేందుకు కార్పోరేట్ స్థాయిలో అధికారులు ఆలోచన చేసిన ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. ఉద్యోగుల బదిలీకి సంబంధించి ఓ కార్మిక సంఘం నేత పెద్ద సంఖ్యలో ముడుపులు పుచ్చుకునట్లు తద్వారా బదిలీలు జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# ప్రకాశం జిల్లాలో మద్యంపై చోద్యం...

పట్టుబడిన బాటిళ్ల పై ఆరా తీయని అధికారులు...

ఉత్తిత్తి హడావిడితో

సరిపెడుతున్న వైనం...

బెల్టు షాపులకు

భారీగా తరలింపు...

బ్యూరో ఇన్చార్జి : నీలగిరి వార్త



బెల్టు షాపుల్లో లభ్యం అవుతున్ననిల్వలు ఎక్కడ నుంచి వచ్చాయో గుర్తిస్తున్నారు.. మద్యం బాక్సులు, బాటిళ్లపై ఉన్న బార్ కోడింగ్ ఆధారంగా ఏ దుకాణం నుంచి తీసుకొచ్చారో తెలుసుకుంటున్నారు. ఏ దుకాణానికి... ఏ కోడింగ్, ఏ బ్యాచ్ నెంబరుకు చెందిన నిల్వలు వెళ్లాయో వారికి తెలుసు. అయినా మద్యం అక్రమ రవాణాను కట్టడి చేయడం లేదు. పట్టుబడిన బాటిళ్ల సంఖ్యను గొప్పగా చెబుతూ నిందితులను అరెస్టు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. అక్రమ రవాణా పై పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అడ్డదారిలోమద్యం వ్యాపారం ప్రకాశంజిల్లాలో దర్జాగా సాగుతోంది.నాటుసారా మాదిరిగా మద్యం నిల్వలను స్థానికంగా ఎవరూ తయారు చేయరు. అయినా బెల్టుషాపులకు భారీగా నిల్వలు చేరుతున్నాయి.దాడులు చేస్తున్న సిబ్బందికి ప్రతిచోటా వందల సంఖ్యలో మందు బాటిళు లభ్యమవుతున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి గరిష్టంగా మూడు బాటిళ్లకు మించి విక్రయం నిషేధం.అయినా బాక్సుతోనే నేరుగా గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోని బెల్టు షాపులకు నిల్వలు చేరుతున్నాయి. ప్రకాశంజిల్లాలో పెద్ద ఎత్తున మద్యం మాఫియా పనిచేస్తోందని అర్థమవుతోంది.వారికి రాజకీయ,అధికారిక అండదండలున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి మద్యాన్ని నేరుగా అట్ట పెట్టెలు ఓపెన్ చేయకుండానే బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. వీటిని అసలు రేటుకంటే కొంత కమీషన్ కలిపి బెల్టు షాపుల నిర్వాహకులకు అమ్మకాలు చేస్తున్నారు. దీంతో భారీ స్థాయిలో గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని బెల్ట్ షాపులకు మద్యం నిల్వలు చేరుతున్నాయి.ఒక ప్రభుత్వ మద్యం దుకాణం పరిధిలో వందల కొద్దీ బెల్టు షాపులు ఉంటున్నాయి.వీటి కట్టడి జరగడం లేదు.

# భూగర్భ విద్యుత్ కేబుల్ వైర్లుతో ప్రజల ఇక్కట్లు...

మంగమ్మ కాలేజీ జంక్షన్ వద్ద మారి ఎక్కువగా...

ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ తరపున ఫిర్యాదు...

కరెంటు ట్రాన్స్కో ఎస్ ఈ కె. శ్రీనివాసరావు హామీ...

బ్యూరో ఇన్చార్జి : నీలగిరి వార్త



ఒంగోలు నగరంలో గల 132 కెవి డబల్ కేబుల్ అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ స్థానిక మంగమ్మ కాలేజీ జంక్షన్ వద్ద నుండి కర్నూలు రోడ్డు పవర్ ఆఫీస్ వరకు భూగర్భ విద్యుత్ కేబుల్ వైర్లు వేయడం వలన గుంటలు ఏర్పడ్డాయి.దీంతో వాహనదారులకు ఆ రోడ్డు మరమ్మతులను కరెంటు డిపార్ట్మెంట్ వారు రోడ్డు వేయకుండా వదిలివేసిన గుంటలు పూడ్చి రోడ్డు వేయాలని కరెంటు ట్రాన్స్కో యస్ ఈ కె.శ్రీనివాసరావు కు స్వయంగా కలిసిన ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ తరపున అర్జీ ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మారెళ్ళ సుబ్బారావు టీ.భక్త సింగ్ రాజు మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ కేబుల్ వలన ఏర్పడిన గుంటల వలన వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. ప్రమాదాలు జరుగుచున్నవి వర్షాలు పడిన సందర్భంగా వాహనదారులు ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. వెంటనే గుంటలు పూడ్చిరోడ్డు వేయాలని ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని కోరారు.అండర్ కేబుల్ పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు మరమ్మతులు ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి సత్వరమే రోడ్లు వేయిస్తామని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ కోశాధికారి బత్తుల ముసలారెడ్డి,నాయకులు చాగంటి వీర రాఘవులు జి. భీష్మాచారి,చౌదరి,పౌర సంఘాల సమైక్య కన్వీనర్ జీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు కార్పొరేషన్ టీడీపీ కైవసం...

కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న మాగుంట,జనార్ధన్, బి.యన్ లు



బ్యూరో ఇన్చార్జి : నీలగిరి వార్త

శుక్రవారం నాడు ఒంగోలు నగరంలో నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ,సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో భాగంగా టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఒంగోలు కార్పొరేషన్ ను టీడీపీ కైవసం చేసుకోడం జరిగినది.ప్రభుత్వం వచ్చాక మొదటిసారి జరిగిన కౌన్సిల్ సమావేశం సందర్భంగా ఏక్స్ ఆఫీసియో సభ్యులుగా పాల్గొన్నడం జరిగినది.కొత్తగా ఎన్నికైన ఏక్స్ ఆఫీసియో సభ్యులు కు మేయర్ మరియు కార్పొరేటర్స్ పౌర సన్మానం చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో సంతనూతలపాడు నియోజకవర్గంకు సంబందించి పేర్నమిట్ట గ్రామంలో 38,39,40,41,42, డివిజన్లు కలిసి ఉన్నాయి.అభివృద్ధి కోసం మీరంతా ముందుకు రావడం చాలా సంతోషకరం, అందరూ అభివృద్ధి సహకరించాలి అన్ని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, పలు డివిజన్ల కార్పొరేటర్లు, మరియు నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నడం జరిగినది.

## చితూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

బస్సు, రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో 8మంది మృతి

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

చిత్తూరు,

చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బంగారుపాళ్యం మండలం మొగలి కనుమరహదారిలో బస్సు, రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో ఎనిమిది మంది ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును పలమనేరు వైపు నుంచి ఐరన్ లోడుతో వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన చేసుకుంది. కనుమ రహదారిలో మితిమీరిన వేగంతో వస్తున్న లారీ అదుపు తప్పి పక్క రోడ్డులో ఎదురుగా వస్తున్న బస్సు పైకి దూసుకెళ్లింది. ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ తో పాటు ఎనిమిది మంది మృత్యవాత పడ్డారు. మరో 30 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మొగలి కనుమదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆరా తీసిన సీఎం.. సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## రీల్స్ మోజులో ప్రాణం కోల్పోయిన కుటుంబం

రైలుపట్టాలపై రీల్స్ చేస్తూ.. ప్రమాదంలో మృతి

లక్నో,

: సోషల్ మీడియాలో వైరల్ అయ్యే ప్రయత్నాలు చేస్తూ చాలా మంది తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా రీల్స్ చేస్తూ ఓ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. రైలు పట్టాలపై రీల్స్ వేసేందుకు ప్రయత్నించి ప్రమాద వశాత్తు జరిగిన ప్రమాదంలో ఆ కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. భార్యాభర్తలతో పాటు వారి మూడేళ్ల కొడుకు కూడా చనిపోయాడు. పోలీసులు, బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లా లహర్‌పూర్‌కు చెందిన మహ్మద్ అహ్మద్ (26), నజీన్ (24) భార్యాభర్తలు. వీరికి అబ్దుల్లా అనే మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. లఖింపూర్ ఖిరి జిల్లాలోని హర్‌గావ్ సమీపంలోని క్యోతి అనే గ్రామంలో జరిగిన శుభ కార్యక్రమానికి అహ్మద్ తన భార్య , కొడుకుతో కలిసి హాజరయ్యారు. బుధవారం ఉదయం ముగ్గురు సమీపంలోని రైలు పట్టాలపైకి వచ్చారు. ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేయడం వారికి అలవాటు. ఇంటి సమీపంలోని రైల్వే బ్రిడ్జి వద్దకు ముగ్గురు బైక్‌పై వచ్చారు. ఆ తర్వాత అహ్మద్, నజీన్, అబ్దుల్లా ట్రాక్స్‌పైకి వచ్చి రీల్స్ చేశారు. రీళ్ల లోకంలో మునిగితేలుతున్న వారు తమ వెనుకే రైలు వస్తున్నట్లు గమనించలేదు. రీల్స్ చేస్తున్న వారిలో ముగ్గురిని లక్నో నుంచి మైలాన్ వెళ్తున్న ప్యాసింజర్ రైలు ఢీకొట్టింది. వేగంతో రైలు ఢీకొనడంతో ముగ్గురు రైలు పట్టాలపైనే మృతి చెందారు. వారి శరీరాలు ఛిద్రమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాలను పరిశీలించారు. పక్కనే సెల్ ఫోన్ కనిపించింది. ఫోటోలు, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలు తీస్తుండగా ప్రమాదం జరిగినట్లు నిర్ధారించారు. అనంతరం పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## పోర్ట్ బ్లెయిర్ ఇక శ్రీవిజయపురం

పేరు మారుస్తూ కేంద్రం నిర్ణయం

ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,

అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్ర ప్రభుత్వం మార్చింది. ఇకపై దానిని శ్రీ విజయపురంగా వ్యవహరించాలని నిర్ణయించింది. వలసవాద ఆనవాళ్ల నుంచి బయటపడేందుకు ఈ పేరును మార్చినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వలసవాద గుర్తుల నుంచి దేశానికి విముక్తి కల్పించాలన్న ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా పోర్ట్ బ్లెయిర్ పేరును శ్రీ విజయపురంగా మార్చాలని నిర్ణయించాం. మునుపటి పేరు వలసవాద వారసత్వాన్ని సూచిస్తోంది. శ్రీ విజయపురం అనేది భారత స్వాతంత్ర్య పోరాటంలో సాధించిన విజయానికి ప్రతీక. నాటి పోరాటంలో అండమాన్ నికోబార్ పాత్ర ఎంతో ప్రత్యేకంఅని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. చరిత్రతో పాటు స్వాతంత్ర్య పోరాటంలోనూ అండమాన్ నికోబార్ దీవులది కీలక పాత్ర అని అమిత్ షా పేర్కొన్నారు. చోళ సామ్రాజ్యంలో నౌకదళ స్థావరంగా ఉన్న ఈ భూభాగం.. ప్రస్తుతం మన దేశ వ్యూహాత్మక, అభివృద్ధి ఆశయాలకు కీలక కేంద్రంగా పని చేస్తోందన్నారు. మన జాతీయ పతాకాన్ని మొట్టమొదటిసారిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇక్కడే ఎగరవేశారని గుర్తుచేశారు. వీర్ సావర్కర్‌తో పాటు అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులను బంధించిన సెల్యూలర్ జైలు కూడా ఇక్కడే ఉందన్నారు.



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శనివారం 14-09-2024




# గిరిజన గ్రామాలలో పీఎం జన్మన్ కార్యక్రమం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త .సెప్టెంబర్ 13.

పెద్ద దోర్నాల మండలంలోని వై. చెర్లోపల్లి,కొత్తూరు గ్రామపంచాయతీపరిధిలోని అయ్యన్న కుంట గూడెం,పోతన్న గూడెం,నల్లగుంట్ల గూడెం,మల్లికార్జునపురం,కొత్తూరు, బలిజపల్లి చెంచుగూడెం,పంచాయతీ కార్యదర్శులు రంగయ్య,రామకోటమ్మల ఆధ్వర్యంలో సీఎం జగన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా రంగయ్య, కోటమ్మ షేక్. లాల అహ్మద్ లు మాట్లాడుతూ గిరిజనులకు 11 రకాలు అయినటువంటి పథకాలు అందరికీ అందే విధంగా,ప్రతి ఒక్కరికి పక్క ఇల్లు,ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి,గ్రామ గ్రామానికి రహ దారులు, ప్రతి ఇంటికి విద్యుత్తు,అందరికీ నాణ్యమైన విద్య,నాణ్యమైన వికాసం,అందరికీ ఆరోగ్యము, అందరికీ పౌష్టికాహారం, జీవనోపాదులను మెరుగుపరచడం,ప్రసార సాధన కార్యక్రమాలు కల్పించడం మొదలగువంటి వాటిని గురించి చెంచు గిరిజనులకుతెలియజేయడం జరిగింది. 11 రకాల మౌలిక సదుపాయాలు అన్నింటిని మండలంలోని చెంచుగూడెంలోని, అం దరికీ అందే విధంగా ఉన్నత అధికారులతో మాట్లాడి కృషి చేస్తామన్నారు.బలిజ పల్లె గూడెం లోనీటి సమస్య గురించి ఉన్నతాధికార దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండే పోగు. మోహన్ రావు,జూనియర్ సాంకేతిక సహాయకులు యు. బాల గురవయ్య,వెంగయ్య, సి డబ్ల్యూ సి.బాలరాజు,చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

# అటవీశాఖ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం







పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 13.

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలంలోని అటవీశాఖ కార్యాలయ ఆవరణలో కొర్ర ఫో లు అటవీ శాఖ నూతన కార్యాలయాన్ని శుక్రవారం డిప్యూటీ డైరెక్టర్ టైగర్ ప్రాజెక్ట్ అధికారి విగ్నేష్ అప్పవ్ (మార్కాపురం) ప్రారంభించారు.ప్రత్యేక పూజలు నిర్వహించి,కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కత్తిరించి, లాంచనముగా కొర్రపోలు అటవీశాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విగ్నేష్ అప్పవ్,డిప్యూటీ డైరెక్టర్ టైగర్ ప్రాజెక్ట్ మార్కాపురం, సబ్. డీఎఫ్.ఓ. ఏ.వేణు, పెద్ద దోర్నాల అటవీ శాఖ అధికారి విశ్వేశ్వరరావు, కొర్రపో లు అటవీ శాఖ అధికారి,ఏ.ప్రసన్న జ్యోతి,అన్వర్ భాష,సెక్షన్ ఆఫీసర్ చిన్న మంతనాల ఎం. భాష,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు,నల్లగుంట్ల, ఫారెస్ట్ శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 20న సర్వసభ్య సమావేశం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 13.

ఈనెల 20వ తేదీన దోర్నాల మండల సర్వసభ్య సమావేశం ఉదయము 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు, ఎంపీడీ ఓ. ఎం. నాసర్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. దోర్నాల ఎంపీపీ గుమ్మ. పద్మ జా ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు త గు నివేదికలతో హాజరుకావాలని ఎంపీడీ ఓ ఎం.నాసర్ రెడ్డికోరారు.

# అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలి

### వినాయక నిమజ్జనం కార్యక్రమాలపై అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 13



మునగాల: మునగాల మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులతోటి గణేష్ నిమజ్జనం పైన తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు,సమావేశంఏర్పాటు చేశారు. ఇట్టిసమావేశంలో రాబోవు రెండు మూడు రోజులలో ప్రతి గ్రామంలో వినాయకుడి నిమజ్జన కార్యక్రమం జరుగుచున్నందున మరియు ప్రతి గ్రామంలో 5 నుండి 10 వరకు వినాయక విగ్రహాల ఏర్పాటు చేసినందున ప్రస్తుతం ఎన్ఎస్పి కెనాల్ లో వాటర్ లేనందున తమ తమ గ్రామాలలో ఏదైనా ఒక చెరువులో నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాటు చేయాల్సిందిగాతెలిపినారు. గ్రామపంచాయతీ వారు విద్యుత్ శాఖ సహాయముతోటి చెరువులపై లైటింగ్ ఏర్పాటుచేయాలని, అదేవిధంగా వర్షాలకు ఏమైనా రోడ్లు దెబ్బతిన్నట్లయితే సరిచేయాలని చెప్పడం జరిగింది. ఊరేగింపు సమయంలో గ్రామం నుండి చెరువు వద్దకు వెళ్లే దారిలో ఎక్కడైనా కరెంటు తీగలు కిందికి ఉన్నా కూడా విద్యుత్ శాఖ వారు సరిచేయాల్సిందిగా ఆదేశించింది. గ్రామంలోని విగ్రహ నిర్వాహకులు నిమజ్జనం ఎక్కడ చేస్తారు ఏ సమయంలో చేస్తారో గ్రామ ప్రత్యేక అధికారికి గానీ లేదా పోలీసువారికి గాని లేదా పంచాయతీకార్యదర్శి గాని ముందస్తుగా సమాచారం ఇవ్వాలని కోరినారు. అదేవిధంగా పెద్దగా శబ్దం చేసే డీజే లు లేకుండానే నిమజ్జనంఏర్పాటు చేసుకోవాలని,ఈసందర్భంగా కోరినారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేయాలని ఈ సందర్భంగా కల్పించడం జరిగింది. మెడికల్ సిబ్బంది కూడా అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా కోరినారు.ముఖ్యంగా చెరువుల వద్ద క్లీన్ చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటుచేయాలని ఆదేశించినారు,అదేవిధంగా నిమజ్జనం సందర్భంలో అందరు కూడా భక్తిశ్రద్ధలతోటి నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ అందరూ సహకరించాలని కోరినారు. నిమజ్జనం జరిగే ప్రతి చెరువు వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది, నీటిపారుదలశాఖ, మిషన్ భగీరథ, మెడికల్,కరెంట్, అన్ని శాఖల సిబ్బంది అందరూ అందుబాటులోఉండాలని కోరనైనది ఈకార్యక్రమంలో, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి ప్రవీణ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ వికాస్, ఏ ఈ పంచాయతీ రాజ్ వసంత, రేపాల వి ఏ ఎస్ మమత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలవారిగా ఓటర్ల జాబితాను అందజేస్తున్న ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 13



మునగాల:మండలకేంద్రంలో, స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంనందు,రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నుండి వార్డుల వారీగా గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను ప్రచురితం చేయబడినదని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు ఓటరు జాబితాల్లో మీ ఓటును పరిశీలించుకోవాలని తెలిపారు మీ ఓటు విషయమై వెల్లడించిన జాబితాలో ఏమైనా అభ్యంతరం ఉన్నచో లిఖితపూర్వకంగా సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఈనెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపుగా దరఖాస్తు చేసు కొనవలెనని సూచించారు, మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా ప్రతులువార్డులవారిగా పంచాయితీ కార్యదర్శులకు, అందజేయడంజరిగిందని తెలిపారు. ప్రతిఒక్క ఓటరు తమ ఓటును తనిఖీ చేసుకోగలరని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21వ తేదీ వరకు లిఖితపూర్వకంగా వ్రాసి ఇవ్వగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 13

మునగాల:బీసీసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పుట్టినరోజు సందర్భంగా ముకుందాపురంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో బీసీ సేన రాష్ట్ర కార్యదర్శి మాగంటి వీరేందర్ ఆధ్వర్యంలో, జరిగిన కార్యక్రమానికి బీసీ విద్యార్థిసంఘం జాతీయప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్, హాజరై వృద్ధులకు,అనాధలకు పండ్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, ఆర్. కృష్ణయ్య 40 సంవత్సరాలుగా బడుగు బలహీనవర్గాల కోసం పోరాటం చేస్తూ ఫీజు రియంబర్స్మెంట్ గురుకులాలు హాస్టల్స్ ఉద్యోగుల భర్తీ తదితర సమస్యలపై పోరాదారని గుర్తు చేశారు. ఆయన పోరాట పటిమ నిబద్ధత చూసి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ ఇచ్చారని, రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి కృష్ణయ్య పట్ల అంత నిబద్ధత ఉందని అన్నారు. 2014లో చంద్రబాబు సీఎం అభ్యర్థిగా కృష్ణన్న ను ప్రకటించారని అటువంటి గొప్పనేత అని అన్నారు. సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తి సహాయం చేసే అలవాటు నేర్చుకోవాలని పుట్టినరోజు వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు ఆశ్రమాలలో జరుపుకొని అనాధలకు, వృద్ధులకు అండగా నిలవాలన్నారు. అనాధాశ్రమాలకు ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని అన్నారు. పేదలకు సహాయం చేస్తే ఆ సహాయం లోనే దేవుడు ఉంటాడని మానవసేవే మాధవసేవని గుర్తు చేశారు. ధనవంతులు పేదవారికి సహాయం చేస్తే,వారిజీవితాలుబాగుంటాయి అన్నారు.ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోటి సురేష్,



సతీష్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలో పాల్గొన్న తీకుళ్ళ సులోచన సుధాకర్ రెడ్డి

### యంగ్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు విగ్రహ దాత తీకుళ్ళ సులోచన సుధాకర్ రెడ్డి

మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 14

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం చందుపట్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీకుళ్ళ సులోచన సుధాకర్ రెడ్డి పూజలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చందుపట్ల మాజీ సర్పంచ్ కొమ్ము వెంకన్న బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగూరి రమేష్ హాజరైనారు అనంతరం తీకుళ్ల సుధాకర్ రెడ్డి



మాట్లాడుతూ మన దేశంలోనే వినాయక చవితి మొదటి పండుగగా భక్తులు పూజలు చేస్తారు మన దేశంలోనే కాదు పక్క దేశంలో కూడా గొప్పగా ఈ పండుగను జరుపుకుంటారు దేవునిపై యూత్ ముఖ్యంగా మహిళలు అధిక భక్తి భావాలతో పూజలు చేస్తున్నారు గ్రామంలో ప్రతి వీధిలో ఉన్న గణనాథుల నిమజ్జన కార్యక్రమాలు జాగ్రత్తగా చేసుకోవాలని సూచించారు అదేవిధంగా చందుపట్ల గ్రామ ప్రజలు పాడి పంటలతో అష్ట స్వరాలతో తుల దూగాలని ఆ గణనాథుని కోరుకున్నట్లు తెలిపారు ముఖ్యంగా నిమజ్జనం కోసం వెళ్లేవాళ్లు కచ్చితంగా పోలీసులకు ఎంతమంది వెళుతున్నారు ఎక్కడికి వెళుతున్నారు వివరాలు ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో యంగ్ టైగర్ యూత్ సభ్యులు ముత్యం మహేష్ దువ్వ ప్రదీప్ కంసాని నర్సిరెడ్డి కాంతమ్మ వెంకన్న జిల్లోజు సమంత బెజ్జంకి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథని దర్శించుకున్న ఎమ్మెల్యే

మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 14

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే మండల కేంద్రం మద్దిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ అంబేద్కర్ సెంటర్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణనాథుని మలిదశ ఉద్యమకారుడు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత రైతు నేస్తం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మద్దిరాల గ్రామ ప్రజలకు గణనాథుని ఆశీస్సులు ఉండాలని



రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని సుఖ సంతోషాలతో జీవించాలనిఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు మద్దిరాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న రాష్ట్ర యువజన నాయకులు ఎల్లు అశోక్ రెడ్డి మాలారపు కాశయ్య మద్దిరాల కాంగ్రెస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడుదుల అనిల్ సింగిల్ విండో డైరెక్టర్ మట్టి పెల్లి లింగయ్య మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహేశ్వరి కాలనీలో ఘనంగా గణపతి ఉత్సవాలు





హయత్ నగర్ , నీలగిరి వార్త :
హయత్ నగర్ లోని మహేశ్వరి కాలనీ లో గణేష్ నవరాత్రుల సందర్బంగా మహిళలు గణనాదుడికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో అందరిని చల్లగా చూడాలని ఆ లంభోదరుడిని వేడుకున్నారు. ఈ సందర్బంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు .

## భిక్ష ఏర్పాటు చేసిన వాల్మీకి బోయ మళ్ళ నరసింహారావు లక్ష్మీ



ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 13

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గణపతి మాలధారులకు.వాల్మీకి బోయ మళ్ళ నరసింహారావు లక్ష్మీ దంపతులు తమ స్వగృహంలో స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. ముందుగా వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు..అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించి వడ్డించారు ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలధారణ స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యముగా భావిస్తున్నానని వాల్మీకి బోయ మళ్ళ నరసింహారావు లక్ష్మీ అన్నారు. అనంతరం స్వాములు మాట్లాడుతూ మాల ధారణ స్వాములకు పవిత్రంగా భోజనం వండి వడ్డించడం అభినందనీయమన్నారు. మాల ధారణ స్వాములకు చేసే అన్నదానం ఎంతో సత్ఫలితాలనిస్తుందన్నారు. గణపతి మాలలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు హిందూ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. గణపతి స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గణపతిని వేడుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం కార్యక్రమం



ముదిగొండ నీలగిరి ప్రతినిధి సెప్టెంబర్ 13.
జాతీయ హింది దినోత్సవం కార్యక్రమాన్ని మండల పరిదిలోని యడవల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హింది దివస్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ భారతదేశ భాషలలో హింది చాలా ప్రముఖమైన భాషని, భారతదేశం అంతట మాట్లాడే భాష హిందీ భాషని, అందుకు గాను విద్యార్థులందరు హిందు భాషను తప్పకుండా నేర్చుకోవాలని అమె కోరారు. అదే విధంగా హింది ఉపాధ్యాయులు శ్రీనివాస రావు మాట్లాడుతూ హింది భాష భారతదేశ భాషలన్నింటికి రాజభాషని, అందుకే దీనిని జాతీయ భాషగా గుర్తించారన్నారు. చదవటం, రాయటం, మాట్లాడటానికి చాలా సులభంగా ఉంటుందని విద్యార్థులు హిందిని బాధ్యతగా భావిం నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాధమిక పాఠశాల ప్రధానాప్రాధ్యాయులు శ్రీ మల్లా, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్రిపురారం మండల బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా సమర్థపు క్రాంతి కుమార్ నియామకం



నీలగిరి వార్త /సెప్టెంబర్ 13/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మండల కేంద్రానికి చెందిన సమర్థపు క్రాంతి కుమార్ %o/శీ% నర్సింహా రావు ని బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ గా మండల అధ్యక్షులు పొనుగోటి హరీష్ నియమించడం జరిగింది ఇట్టి నియామకం తక్షణమే అమలులోకి వస్తాదని పార్టీ ని ప్రజలలోకి సోషల్ మీడియా ద్వారా చేరువ చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి మెరుగు మహేష్,మండల ఉపాధ్యక్షులు రెమడాల రమేష్, మండల కార్యదర్శి మామిడి మహేష్ లు పాల్గొన్నారు...

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలని విజ్ఞప్తి



### సయ్యద్ మొహాసిన్, ఎం ఐ ఎం గడి వార్డ్ అధ్యక్షులు

జహీరాబాద్ నీలగిరి వార్త 13:
వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన నమోదు చేయాలని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ గడి మహిల్లా కు చెందిన ఎం ఐ ఎం వార్డ్ అధ్యక్షులు సయ్యద్ మొహాసిన్ ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా జహీరాబాద్ పట్టణములోని కరీం కాలనీ లోని అక్బరీ మస్జీద్ లో వారు మస్జిద్ ఇమామ్ హాఫెజ్ అబ్దుల్ మాజిద్, మస్జీద్ కమిటీ సభ్యులు సయ్యద్ జఫర్ హుసేన్ సహాబ్ ( పప్పు భాయ్ ), కాలోని వాసులతో కలిసి ముస్లిం పర్సనల్లా బోర్డ్ తరపు నుండి విడుదల చేసిన క్యూఆర్ కోడ్ గల కరపత్రాలను ముస్లిం సోదరులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుపై అభ్యంతరాలను క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈమెయిల్ ద్వారా శుక్రవారం సాయంత్రంలోపు తమ అభ్యంతరాలను తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. వక్ఫ్ ప్రాపర్టీస్ పై కేంద్రంలో యున్న మోదీ ప్రభుత్వం పెద్ద కుట్ర చేస్తుందని కాబట్టి ఈ కుట్రను తరిమికొట్టాలంటే ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏర్పడిన కమిటీకి సహకరించి తన వంతు సహకారం ఈ ఒక్క అభిప్రాయంలో తెలియజేసి వక్ఫ్ అమెండ్మెంట్ చట్టాన్ని వ్యతిరేకంగా అందరూ అభిప్రాయాలు చెప్పి ఈ బిల్లుని అమలు కాకుండా అడ్డుకోవాలని వారు కోరడం జరిగింది.

## దేశంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అబద్దాల మాటలతో దోచుకుని దాచుకున్నది

### భాజపా కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు



నీలగిరి వార్త:మెదక్ ప్రతినిధి: సెప్టెంబర్ 13:

మెదక్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు,కేంద్ర ఐటి శాఖ మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత దేశంలో ప్రతిపక్షంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్ర మాజీ ఐటి శాఖ మంత్రి రాజు చంద్రశేఖర్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.శుక్రవారం మెదక్ పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా పాల్గొనీ మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు చురుకుగా కొనసాగుతుం దన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పార్టీ లక్ష్యాన్ని ఇంటింటికి తీసుకెళ్లి ప్రచారం చేయాలన్నారు.తెలంగాణలో భారతీయ



జనతా పార్టీ హవా కొనసాగుతుందన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దశలో నడుస్తుంది అన్నారు. కేంద్ర మాజీ ఐ టి శాఖ మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్ మారిన భారత్‌కు మారుతున్న భారత్ ను ప్రపంచానికి చాటి చెప్పేలా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.గతంలో నూటికి 95 శాతం సెల్ ఫోన్ లు మన దేశానికీ దిగుమతి అయ్యేవి మోది అధికారంలోకి వచ్చిన తరువాత ఐ ఫోన్ ఆపిల్ లాంటి ఫోన్లు నూటికి నూరు శాతం భారత దేశంలో తయారు అయ్యి విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని ఎంపి రఘునందన్ రావు తెలిపారు.అపిల్ కంపిని భారతదేశంలో ప్రారంభించాక 6.5 లక్షల కొత్త ఉద్యోగాలు ఇచ్చింది అన్నారు.ప్రపంచంలో తయారయ్యే మొబైల్లో 20 శాతం ఆపిల్ మొబైల్స్ భారతదేశంలో తయారవుతున్నాయి.ఇది నరేంద్ర మోడీ సాధించిన ఘనత అన్నారు.6.5 లక్షల ఉద్యోగాలలో 70% మహిళలకు ఉపాధి కల్పించామని చెప్పారు.ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తాలేదనీ విమర్శించే వారికి ఇదే నిదర్శనం అన్నారు. ఇంకా ఐదు సంవత్సరాల తర్వాత 50% ఆపిల్ మొబైల్ మన భారతదేశంలో తయారవుతావని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు కార్యకర్తలతో సహా తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి పెయింటింగ్ వర్కర్స్ సంతాపం

నీలగిరి వార్త /సెప్టెంబర్ 13/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీవితాంతం కమ్యూనిస్టు నాయకుడిగా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాల నిర్వహించారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బీఎం నాయుడు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు మంద రాజు, పాశం గోవర్ధన్ రెడ్డి. ధనుంజయ నాయుడు బాబు వెంకన్న నాగరాజు సోములు క్రాంతి,నిసార్, బాబు, ఎండి గౌసు. అల్తాఫ్ అన్వర్ బాయ్ పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని నష్టం

నీలగిరి వార్త పాలకీడు
సిపిఎం భారత జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి అనారోగ్యంతో న్యూఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ నిన్న మరణించడం జరిగింది.ఈ సందర్భంగా పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు మరియు మండల నాయకులు పూలమాలలు వేశారు.
సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమాలకు మరియు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని నష్టమని ఆయన మరణ వార్త విని యావత్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒక్క రోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా బ్రతుకు నేస్తమా ఆ గొప్ప నీకు తెలుస్తుంది మిత్రమా
వర్గ రహిత స్వర్గం అది నేస్తమా
అచట మానవత విలసిల్లును మిత్రమా
ఈ వెలుగులో ఐదు దశాబ్దాల ఆదర్శ నవ్య మానవ జీవితం గడిపిన మన కాలపు దార్శనికుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి ని ఆయన కొనియాడారు.ఉత్తరాంధ్ర మూలాలు ఉన్న తెలుగు కుటుంబంలో పుట్టి( వీరి మేనమామ మోహన్ కందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి మేనల్లుడు) 1952లో చెన్నైలో జన్మించిన ఏచూరి తన బాల్య జీవితం ప్రాథమిక విద్య హైదరాబాదులో గడిపారని ఆయన తెలిపారు.భారత సామాజిక చరిత్రలో కమ్యూనిస్టు నాయకత్వాన జరిగిన సుప్రసిద్ధ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రతో ఉత్తేజం పొందారని పేర్కొన్నారు దేశంలో అణగారిన వర్గాల పెన్నిధిగా ఆది స్తంభంగా కార్మిక కర్షక పోరాటాలను అధ్యయం చేశారని తెలిపారు జేఎన్యూలో చదువుతున్నప్పుడు విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జె ఎన్ యు అధ్యక్షునిగా మూడుసార్లు గెలిచారని ఆయన తెలిపారు.ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున



పోరాటం చేసిన వ్యక్తి అని తన పోరాటాలతో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని జే ఎన్ యు యూనివర్సిటీ కి రప్పించి రప్పించి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేశారని అంతేకాకుండా ఎమర్జెన్సీ కాలంలో ఆమె ప్రధాని పదవిలో లేకుండా జేఎన్యూ ఛాన్సలర్గా ఆమెతో రాజీనామా చేయించిన ఘనత ఏచూరి గారిదని ఆయన కొనియాడారు ఇది అతని విద్యార్థి ఉద్యమంలో ఒక మైలురాయి
.బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులను అడ్డుకోవడం కోసం వామపక్ష ప్రజాతంత్ర ప్రజాస్వామ్య లౌకిక శక్తులను ఐక్యం చేయడంలో కీలక పాత్ర పోషించారనీ తెలిపారు బిజెపిని నిలవరించడానికి మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఇతర పక్షాలను ఒక్కతాటి మీదికి తీసుకురావడానికి ఇండియా కూటమి ఏర్పడడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు.
కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తో పాటు మాజీ జెడ్పిటిసి ముష్యం నరసింహ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ మాజీ సర్పంచ్ గుర్రం ధనమూర్తి సిపిఎం మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి ఆర్లపూడి వీరభద్రం ఎర్రెడ్ల మల్లారెడ్డి నన్నెపం గా రమేష్ నాయకులు ఒంగాల వెంకటరెడ్డి పరిగి కృష్ణ మాతంగి విశాఖ సిఐటియు నాయకులు వేముల రామయ్య రజక సంఘం నాయకులు పొదిల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలు ఆపడం మీతరం కాదు





జహీరాబాద్:
బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, కౌశిక్ రెడ్డిల అక్రమ అరెస్టులను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కు పిలుపునివ్వగా జహీరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఇప్పేపల్లి పిఏసీఎస్ చైర్మన్ మచెందర్, మాజి సర్పంచ్‌లు చిన్న రెడ్డి, జగదీశ్వర్, ఎస్టీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు హీరు రాథోడ్, భీమ్ రావు, శ్రీకాంత్, ఎండి ముఖీమ్, ఎండి షకీల్ నాయకులను పోలీసులు అధికారులు ఇంటికి వెళ్లి ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అభివృద్ధిపై దృష్టి పెట్టని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులపై దృష్టి సారించింది అన్నారు. అక్రమ అరెస్టులకు అదరము బెదరము ఇది ఉద్యమాల గడ్డ ప్రశ్నించే గొంతులను ఆపలేరు అధికారం శాశ్వతం కాదని బిఆర్ఎస్ నాయకులు తట్టు నారాయణ పేర్కొన్నారు.

## నిమ్జ్ భూ రైతులకు అవగాహన





జహీరాబాద్ నీలగిరి వార్త 13:
సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండలం రేజింతల్ లో నిమ్జ్ అధికారులు భూసేకరణపై రైతులకు అవగాహన కల్పించారు. రేజింతల్ గ్రామంలో 17 వందల ఎకరాల భూసేకరణ చేపట్టినట్లు నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ రవీందర్ తెలిపారు. ఇప్పటికే నాలుగు వందల పైచిలుకు ఎకరాల రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని మిగతా రైతులు ముందుకు వస్తే భూసేకరణ పూర్తిచేసిన పరిహారం పంపిణీ చేస్తామని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకుడు ఉప్పలసాయి తేజ జన్మదిన వేడుకలు






నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
ప్రముఖ వ్యాపారవేత్త , తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా రెండవ కుమారుడు ఉప్పల సాయి తేజ 25వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఐ వి ఎఫ్ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు కొండ శైలేందర్ ఆధ్వర్యంలో అమూల్య వృద్ధాశ్రమం, సెయింట్ జోసెఫ్ వృద్ధాశ్రమం, మరియు ఎల్లారెడ్డి సమీపం లోని మేంగారం స్కూల్లో పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ రాష్ట్ర యువజన విభాగం తెలంగాణ రాష్ట్రఉపాధ్యక్షులు కొండ శైలేందరు గుప్తా మాట్లాడుతూ ఈ వయసులో అందరూ పిల్లలు ఆడిపాడి కాలాన్ని వృధా చేస్తే ఉప్పల శీనన్న కుమారులు లవకుశల లాంటి సంస్కారంతో అన్నదానాలు, నిరుపేదలకు పుస్తె మట్టెలు, అనునిత్యం ఉప్పల శ్రీనివాస్ అన్న నిలయం ముందు ఏదో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎప్పుడు అన్నదానం ఇద్దరు శీనన్న కుమారులు చేస్తారు అని . ఇలాంటి గొప్ప యువ నాయకులకు అమ్మ భగలాముఖి మాత దివ్య ఆశీస్సులతో ఇలాంటి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఇలాగే మదర్ తెరిస్సా మార్గంలో నడవాలని కోరుకుంటున్నానని కొండ శైలేందర్ గుప్త తెలియజేయడం జరిగింది.

# అర్హత ఉన్న ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

### ఓటర్ల సర్వేలో వేగం పెంచాలి: అదనపు కలెక్టర్ మధుసూదన్



**ఖమ్మం, సెప్టెంబర్ 13:**
2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటుహక్కు కల్పించేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి లో ఓటర్ల సర్వే ను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా రూపకల్పన కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చిందన్నారు. కొత్తగా ఓటుహక్కు కల్పన, ఓటరు జాబితాలో తప్పుల సవరణ, చిరునామా మార్పులు, తొలగింపులకు బూత్ లెవల్ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఇంటింటి సర్వే చేపట్టి దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు, ఇట్టి సర్వేలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ డిటి రవీందర్, బిఎల్ఓ లు తదితరులు ఉన్నారు.

# ఐఎంఏ జిల్లా అధ్యక్షులుగా కంభంపాటి







**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 13:**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ కంభంపాటి నారాయణరావు ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక ఐఎంఏ కార్యాలయంలో ఐఎంఏ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జగదీష్ బాబుబాబు, కోశాధికారిగా డాక్టర్ గుబ్బల స్వబ్నను, ఎలెక్ట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ రెహనా బేగంను సమావేశం ఎన్నుకొన్నది.

# 19 నుండి ముదిగొండ మండల స్థాయి క్రీడలు



**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 13.**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ముదిగొండ మండల స్థాయి క్రీడలు - 2024 ఈనెల 19, 20 తేదీల్లో స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ బాణాపురంలో నిర్వహించడం జరుగుతుంది. అండర్-14 %ు% అండర్-17 విభాగాలలో బాల బాలికలకు కబడ్డీ, ఖో - ఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించబడును. క్రీడల్లో పాల్గొను టీంలు తమ ఎంట్రీలను 14 వ తేదీలోగా పంపించవలసిందిగా పేర్కొనడం జరిగింది. 19 వ తేదీన బాలికలకు, 20వ తేదీన బాలురకు క్రీడా పోటీలు నిర్వహించబడును. ఈ క్రీడా పోటీలకు కన్వీనర్ గా ఇ. వెంకటరామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి. శ్రీనివాస్ వ్యవహరించనున్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

### ఖమ్మం కార్పొరేటర్ బిజి క్లైమెంట్ ...

**తిరుమలాయపాలెం/సెప్టెంబర్ 13/ నీలగిరి వార్త:**




ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన తిరుమలాయపాలెం మండలంలోని రాకాసితండా ప్రజలకు యంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ (వై ఎం సి ఏ) నన్న అండగా నిలిచింది. శుక్రవారం సంస్థ బాధ్యులు రాకాసితండాను సందర్శించి క్రిస్టియన్ సర్వీస్ యూనిట్ అధ్యక్షులు ఫ్రాంక్లిన్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ చందన రోగులను పరీక్షించి బిపి, షుగర్ వంటి పరీక్షలను నిర్ధారించి, వారికి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అనంతరంహాధితులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు, ఖమ్మం కార్పొరేటర్ బిజి క్లైమెంట్ మాట్లాడుతూ అభాగ్యులకు అండగా ఉండేందుకు వైఎంసిఏ సంస్థ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. వరద ఉధృతిలో ఇండ్లు వాకిలి, పండించిన పంట, దాచుకున్న ధాన్యం, నగదు కొట్టుకునిపోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి 77 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఏ ఒక్కరూ అధైర్య పడొద్దని కష్ట సమయంలో తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. వ్యాపారులు, ఎన్నారైలు బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఏ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ బాబు, కార్యదర్శి జెట్టి సుధాకర్, సభ్యులు కె. సంజీవరావు, గీతా కమలాకర్, మేరి శేకర్ బాబు, జి. రామక్రిష్ణ గాదరి బాబు, శిల్పా జాన్సన్, పల్లా కిషోర్, పీ. అజయ్, నవీన్, రుత్విక్ తదితరుల పాల్గొన్నారు.

# ఏచూరి దేశానికి దిశానిర్దేశం

### ప్రజా చట్టాల రూపకల్పనలో కమ్యూనిస్టులే కీలకం
### మార్క్సిజం విలువల కోసం పనిచేసిన
### మహోన్నత వ్యక్తి
### సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా
### సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో
### సీతారాం ఏచూరి సంస్మరణ సభ






**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్13:**
దేశానికి దిశానిర్దేశం చేసే అనేక చట్టాల రూపకల్పనలో కమ్యూనిస్టులు కీలకంగా వ్యవహరించారు. వాటిలో సీతారాం ఏచూరి పాత్ర ఎనలేనిదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మార్క్సిజం విలువల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన అఖిల భారత సీపీఐ(ఎం) కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభకు వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఆయన చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు ప్రసంగించారు. భారతదేశ వామపక్ష ఉద్యమంలో ఓ అరుణతార రాలిందని, ఓ సిద్ధాంతకర్త, ఓ దార్శనికుణ్ణి దేశం కోల్పోయిందని అన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకు కమ్యూనిస్టు నేతగా సీతారాం ఏచూరి చేసిన కృషి ఎనలేనిదన్నారు. లౌకిక, వామ పక్ష పార్టీలను సమన్వయం చేస్తూ విచ్ఛిన్నకరవాదులను, ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం సాగిస్తున్న తరుణంలో సీతారాం ఏచూరి మృతి చెందడం విషాదకరమని పేర్కొన్నారు. దేశంలో మతతత్వం ఎంత ప్రమాదకరమో..తన రచనల ద్వారా వివరించారని చెప్పారు. దేశంలో కొద్దిమంది చేతుల్లోకి సంపద పోగవుతుందని.. పేదలు, సంపన్నుల దేశంగా భారతదేశం విడిపోయిందని స్పష్టం చేసినట్లు వివరించారు. యూపీఏ-1, ఎన్డీఏలు ఏకపక్షంగా పాలన సాగిస్తున్న క్రమంలో పార్లమెంట్‌లో ప్రజా వ్యతిరేక బిల్లులను రద్దు చేయించడంతో పాటు.. వాయిదా వేయించడంలో ఏచూరి కీలకంగా వ్యవహరించారని చెప్పారు. కమ్యూనిస్టు సిద్ధాంతమంటే బీజేపీ సైతం ఏచూరిని ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంపిక చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిరదంటే ఆయన వ్యక్తిత్వం ఎంతటి మహోన్నతమో అర్థం అవుతుందన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినా.. యూపీఎస్సీ ఆలిండియా ర్యాంకర్‌గా.. జేఎన్‌యూ అధ్యక్షుడుగా.. ఆయన చూపించిన పోరాట పటిమ కీర్తించదగినదని అన్నారు. ఎమర్జెన్సీ విధించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ సైతం కమ్యూనిస్టుల నేతృత్వంలో ఏచూరి పోరాటపటిమకు తలొగ్గక తప్పలేదని తెలిపారు. వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయాలను మలుస్తూ.. ఇండియా కూటమి ఆవిర్భావానికి రూపకల్పన చేసిన వారిలో ముఖ్యులు ఏచూరి అన్నారు. ఉపాధిహామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీహక్కుల పరిరక్షణ చట్టం వంటి ఎన్నో ప్రజోపయోగ చట్టాల రూపకల్పనలో సీతారాం ఏచూరి పాత్ర ఎనలేనిదని విశ్లేషించారు. అంతర్జాతీయ కమ్యూనిస్టులను సమన్వయం చేసుకోవడంతో పాటు సాధారణ సంబంధాలను నెరపడంలోనూ ఏచూరి ముందుండేవారని చెప్పారు. మార్క్సిజం విలువల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తిగా పేర్కొన్నారు.

**ఏచూరి సిద్ధాంతం కమ్యూనిస్టులకు ప్రేరణ బాగం హేమంతరావు**

సీతారాం ఏచూరి సిద్ధాంతం కమ్యూనిస్టులకు ఓ ప్రేరణ, స్ఫూర్తిదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. 90వ దశకంలో నూతన ఆర్థిక విధానాలు, సోవియట్ యూనియన్ పతనం వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఏచూరి కమ్యూనిస్టులకు ఓ ధైర్యంగా ఉన్నారని తెలిపారు. ఆయన మరణం దేశ రాజకీయాలు, లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటని అన్నారు. మార్క్సిజం-లెనినిజం శాస్త్రీయమైనది అదే శాశ్వతమని తన రచనల ద్వారా నిరూపించారని తెలిపారు. భారతం, రామాయణ ఇతివృత్తాల ఆధారంగా సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ దేశ ప్రజానీకానికి ఉపయోగపడే కమ్యూనిస్టు భావజాల వ్యాప్తికి కృషి చేశారని వివరించారు. ఏచూరిఅమరుడు-అజరామరుడుఅని పేర్కొన్నారు.

**భారత రాజ్యాంగ పీఠికలో అంశాల ఆధారంగా రచనలు కొల్లి సత్యనారాయణ**

భారత రాజ్యాంగ పీఠికలో అంశాల ఆధారంగా సీతారాం ఏచూరి రచనలు చేశారని ఐలూ రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ తెలిపారు. స్టడీ అండ్ స్ట్రగుల్ సిద్ధాంతాన్ని ఎస్ఎఫ్ఐ కి ఆపాదించిన ఘనత ఏచూరిదే అన్నారు. న్యాయ వ్యవస్థపైన తన అభిప్రాయాలను వెల్లడిరచడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛను హరించేందుకే భారత న్యాయవ్యవస్థలో మార్పులు చేశారని, నూతన చట్టాలు తీసుకువచ్చారని విశ్లేషణలను ఏచూరి తన రచనలు, ఉపన్యాసాల ద్వారా వెల్లడిరచారని తెలిపారు. 1978లో ఎస్ఎఫ్ఐలో తాను పనిచేస్తున్నప్పుడు తొలిసారి ఏచూరిని కలిసినప్పుడు ఆయనలో ఆవేశం, ఉద్రేకం చూశానని, కానీ ఆ తరువాతి కాలంలో ఆయన పరిణతి పొందిన తీరు భారత రాజకీయ ముఖచిత్రాన్నే మార్చివేసిందని అన్నారు.

**ప్రజా ఉద్యమాలు, పార్లమెంట్‌లో దిట్ట: పి.సోమయ్య**

ప్రజా ఉద్యమాల నిర్వహణ, పార్లమెంట్‌లో వివిధ అంశాలను విశ్లేషించడంలో సీతారాం ఏచూరి దిట్ట అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి.సోమయ్య చెప్పారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీ చట్ట విరుద్ధంగా ఆదాయాన్ని సమకూర్చుకోవడాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో ఏచూరి కేసు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ తర్వాత ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా వివిధ పార్టీలు ఎంత ఆదాయాన్ని సమకూర్చుకున్నాయో వెల్లడిరచాల్సి వచ్చిందన్నారు. వ్యవస్థపై ఆధారపడి చట్టాలు ఉంటాయి తప్ప.. చట్టాలపై ఆధారపడి వ్యవస్థలు ఉండవని చెప్పిన నాయకుడు ఏచూరి అని తెలిపారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ ఉందా? అని నిరూపించిన నేత సైతం ఆయనేనని పేర్కొన్నారు.

ఈ సంతాప సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, మహిళా సంఘం నాయకురాలు ఏపూరి లత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల కృష్ణ, కాంగ్రెస్ రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి సంఘం నాయకులు ఎం.సుబ్బారావు, సీపీఐ(ఎం.ఎల్.) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### విగ్రహాల రూట్ మ్యాప్ ముందస్తుగానే
### నిర్దేశించుకోవాలి
### నిమజ్జనంపై జిల్లా అధికారులతో సమీక్షించిన
### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబరు-13: ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సెప్టెంబర్ 16న సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమం అధికంగా జరుగు తుందని, మంగళవారం కూడా విగ్రహాల నిమజ్జనం కొనసాగుతుందని, ఇందుకోసం అధికారులుహా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకొని సిద్ధం కావాలని తెలిపారు. వినాయక నిమజ్జనానికి సంబంధించి ఖమ్మం నగరం, వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీలలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని,హా ఉత్సవ కమిటీ సభ్యులతో, ఊరు పెద్దలతో ముందస్తుగానే సమావేశాలు నిర్వహించి ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమకు సహకారం అందించేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని అధికారులు ముందస్తుగానే పరిశీలించి అక్కడ అవసరమైన అన్ని జాగ్రత్తలు ఉన్నాయో, లేదో తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ విగ్రహం నిమజ్జనం అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని,హానిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నిమజ్జనం సమయంలో సీరియల్ నెంబర్ గా రూట్ మ్యాప్ కేటాయించాలని, వినాయక ఊరేగింపు రూట్లలో ఎక్కడ విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండవద్దని, విగ్రహం హైట్ ప్రకారం ఎక్కడ విద్యుత్తు తీగల వల్ల ఇబ్బంది కాకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జన స్థలాల వద్ద క్రేన్లు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్హా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య శిభిరాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలాహా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవసరమైన మేర క్రేన్లు అందుబాటులో పెట్టుకోవాలని, జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మెడికల్, లైటింగ్ వంటి సౌకర్యాలు వుండేలా చూడాలన్నారు. గణేష్ నవరాత్రులు ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అందుబాటులో వుండాలని అన్నారు.

**గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు, భద్రత పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.**

సెప్టెంబర్ 16న వెయ్యికి పైగా విగ్రహాలు, సెప్టెంబర్ 17న 800 నుండి 900 వరకు విగ్రహాలు నిమజ్జనం అయ్యే అవకాశం ఉందని, దీనికి వీలుగా ప్లాట్ ఫారం వద్ద అవసరమైన క్రేన్ లు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నిమజ్జన ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లతో పాటు పడవలను అందుబాటులో ఉంచాలని పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు. ట్రాఫిక్ ప్రణాళిక ప్రకారం వినాయక విగ్రహాలు వచ్చే విధంగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. వినాయక ఊరేగింపు లో ముఖ్యమైన ప్రాంతాలలో వాహన మెకానిక్ లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

### కాకరవాయి గ్రామ శాఖ కార్యదర్శి
### గుండాల వెంకన్న

**తిరుమలాయపాలెం/సెప్టెంబర్ 13/నీలగిరి వార్త:**



సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటుని సిపిఎం కాకరవాయి గ్రామ శాఖ కార్యదర్శి గుండాల వెంకన్న, మండల కమిటీ జోన్ కన్వీనర్ కొత్త పల్లి వెంకన్న అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో వారు ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిబద్ధత కలిగిన నాయకున్నిఉద్యమ నేతను కొల్పోవడం బాధాకరమన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి చట్టసభలలో నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. సీతారాం ఏచూరి మృతి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్)కి తీరని లోటన్నారు. సమాజంలో పీడిత ప్రజలకు అణగారిన వర్గాలు, కార్మికులకు, కష్టజీవులకు బడుగు బలహీనవర్గాలకు జరిగే ప్రతి అన్యాయం పట్ల పార్లమెంట్లో తనదైన శైలిలో ప్రశ్నించారన్నారు. సీతారాం ఏచూరి కాకినాడలో జన్మించి విద్యార్థి నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి పార్లమెంట్ స్థాయికి చేరుకొని ప్రజల కోసం నిరంతరం గొంతై నిలిచారన్నారు. దేశంలో మతోన్మాదం పెరుగుతున్న కాలంలో సీతారం ఏచూరి దానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. అనంతరం సిపిఎం మండల కమిటీ జోన్ కన్వీనర్ కొత్తపల్లి వెంకన్న మాట్లాడుతూ..నమ్మిన సిద్ధాంతాన్ని తన తుది శ్వాస విడిచే వరకు అనుసరించారని కొనియాడారు. కుల నిర్మూలన జరగాలని విద్యార్థి దశ నుండి పోరాటం చేసారని గుర్తు చేశారు. కార్మిక, కష్టజీవుల బతుకులు మార్చడానికి తాను నమ్మిన సిద్ధాంతాన్ని చివరి శ్వాస వరకు అనుసరించారన్నారు. ఈ కార్యక్రమంలొ కొత్తపల్లి మధు, కొత్తపల్లి నవీన్, గూడూరు ఉపేందర్, కొత్తపల్లి లింగయ్య, కొత్త హుసేన్, సురిగి సతీష్, ఎలుక సైదులు, సురిగి గణేష్, వీరబోయిన నాగయ్య, కొత్త శ్రీను, ధామర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 80 సీలింగ్ ఫ్యాన్లు అందించిన ఎస్సై

**తిరుమలాయపాలెం/ సెప్టెంబర్ 13/నీలగిరి వార్త:**



వరద బాధితులకు అండగా నేనున్నానంటూ తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ ముందుకొచ్చారు. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలొ ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరద ప్రభావంతో కొట్టుకుపోయిన రాకాసి తండా ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులు కావడంతో ఎస్సై కూచిపూడి జగదీష్ వారికి అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తూ రాకాసి తండాలోని ప్రతి ఇంటికి తన సొంత ఖర్చులతో 80 సీలింగ్ ఫ్యాన్స్ ఆర్థికంగా సహాయం చేశారు. ఆయనకు ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న కొప్పుల ఉపేందర్ రెడ్డి

### వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ



**తిరుమలాయపాలెం/సెప్టెంబర్ 13/నీలగిరి వార్త:**
ఇటివల కురిసిన బారి వర్షాలకు ఆకేరు పొంగి తిరుమలయపాలెం మండలం అజ్మీర తండ గ్రామపంచాయతీ రాకాసి తండ లో వరద దాటికి సర్వం కోల్పోయి ఇబ్బందులకు గురవుతున్న వరద బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అనుచరుడు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ వరద బీవత్సనికి ఇండ్లు పంట పొలాలు కోల్పోయిన వరద బాధితులకు పెద్ద మనసు చేసుకొని ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని పిలుపునిచ్చారు. బాధితులకు ఎత్తయిన ప్రదేశంలో ఇండ్లు నిర్మించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దుప్పట్లు పంపిణీ చేసినందుకు కొప్పుల ఉపేందర్ రెడ్డి కి వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, నాయకులు ఛామకూరి రాజు, రంగాపురం బాలకృష్ణ గౌడ్, సాగర్ రెడ్డి, బానోత్ మోహన్, వషపొంగు మల్లయ్య, పాల్వాయి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులు కొప్పుల ఉపేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్ విఘ్నేశ్వరుని మండపంలో పుష్పలంకరణ

**హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్ లో ప్రతిష్టించిన 14వ గణేష్ ఉత్సవ కమిటీ**

**శుక్రవారం కుంకుమ పూజ**

**మహిళా భక్తులతో ఆధ్యాంతం సందడి**

**మండపంలో విఘ్నేశ్వరుని సందర్శించుకుంటున్న ప్రజలు భక్తులు**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్ విడియాల నరసింహ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరునికి శుక్రవారం ఉదయం కుంకుమ అర్చన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా మహిళా భక్తులచే నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహిళలు గౌరమ్మను పూజిస్తూ స్వామివారిని కొలుస్తూ ఆద్యంతం భక్తి పరవశంతో మండపం నిండిపోయింది. పసుపు కుంకుమలతో గౌరమ్మకు పూజలు నిర్వహించడం ద్వారా ప్రతి కుటుంబానికి శుభాలు జరుగుతాయని గౌరమ్మను కొలుస్తూ పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుని మండపం వద్ద గౌరీ పూజ కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కుంకుమ పూజ





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం శుక్రవారం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్యం శిష్య బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చీదెళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శుక్రవారం అమ్మవారికి ఇష్టమైన రోజు అని గణపతి నవరాత్రులలో భాగంగా మహిళల కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని కొలుస్తూ గౌరమ్మను వేడుకుంటూ కుంకుమ పూజా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,కోశాధికారి కొత్త సుబ్బారావు ,కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదం,ప్రైవేటీకరణపై పోరాడే యోధుడు సీతారాం ఏచూరి

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి.**



నీలగిరి వార్త, హుజూర్ నగర్

బడుగు బలహీన వర్గాల,పేద ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచిన సీతారాం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని,తెలుగువారిలో భారత కమ్యూనిస్టు ఆల్ ఇండియా కార్యదర్శిగా పుచ్చలపల్లి సుందరయ్య తర్వాత ఆ స్థాయిని భర్తీ చేసిన వ్యక్తిగా నిలిచిన ప్రజా విద్యార్థి ఉద్యమ నాయకుడు సీతారాం ఏచూరి అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు శీతల రోషపతి. ఈ సందర్భంగా రోషపతి మాట్లాడుతూ ఏచూరి మరణం సిపిఎం పార్టీ,ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని,అత్యంత మేధావిని భారతదేశం కోల్పోయిందని అన్నారు.సీతారాం ఏచూరి గత 50 ఏళ్లుగా సిపిఎం పార్టీలో అత్యంత చురుకుగా, కీలకంగా సిద్ధాంతానికి కట్టుబడి నిబద్ధతతో ఎన్ని కష్టాలు,ఒడిదుడుకులు వచ్చినా మొక్కవోని దీక్షతో విప్లవ సాధన కోసం,కార్మిక,కర్షక పక్షపాతిగా తుది శ్వాస వదిలే వరకు పోరాడిన గొప్ప వ్యక్తిత్వం గల ఏచూరి ఆశయ సాధన కోసం కట్టుబడి ఉంటామని,ఏచూరి కలలుగన్న సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు పోరాడుతామని అన్నారు. నేడు భారతదేశంలో మతోన్మాదం, ప్రైవేటీకరణ,ప్రజానీకానికి పెను ప్రమాదంగా మారాయని,ఏచూరి స్ఫూర్తితో మతోన్మాదంపై ప్రైవేటీకరణపై జరిగే పోరాటాల్లో నిలబడతామని,దేశం గొప్ప మేధావిని కోల్పోయిందని శీతల రోషపతి తన ఆవేదనను వ్యక్తం చేశారు.

# కొండలరావు నగర్‌లోని గణపతికి ఘనంగా పూజలు

**మహిళా భక్తులచే కుంకుమ పూజ**

**మంగళ గౌరీని కొలుస్తూ కుంకుమ పూజ**

**నిర్వహించిన మహిళలు**

**మాంగల్యం సౌభాగ్యం అందించాలని**

**గౌరమ్మకు వేడుకున్న మహిళలు**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

**గణపతి పప్పా మోరియా అంటూ**

**మారుమోగిన ప్రాంగణం**

**తగ్గని భక్తుల రద్దీ మండపాన్ని దర్శిస్తున్న**

**గ్రామాల నుండి భక్తులు**

**అంగరంగ వైభవంగా బ్రాహ్మణ**

**పురోహితులచే పూజలు**

**కోరికలు నెరవేర్చాలని వేడుకున్న భక్తులు**

**ప్రత్యేక ఏర్పాట్లు చేసిన కమిటీ**

**మధ్యాహ్నం అన్న ప్రసాదం**

**సాయంత్రం భజనలు కోలాటాలు**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని కొండలరావు నగర్‌లో ప్రతిష్టించినటువంటి విఘ్నేశ్వరుని వద్ద గురువారం శుక్రవారం ఏడవ రోజు ఆలయ కమిటీ చైర్మన్ కేతావత్ హనుమ నాయక్ కుటుంబ సభ్యులు విఘ్నేశ్వరునికి మండప పురోహితుడు గంప శశి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పూజల అనంతరం కుంకుమ పూజా కార్యక్రమాన్ని వందలాదిమంది మహిళా భక్తులచే నిర్వహించామని మహిళా భక్తులు గౌరమ్మని కీర్తిస్తూ కుంకుమ పూజ జరపడం ద్వారా ఐదవతనం మాంగల్యం పసుపు కుంకుమలు నిండుగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ అర్చనలు నిర్వహించారని తెలిపారు. మంగళ గౌరీ తమ సౌభాగ్యాన్ని నిండు నూరేళ్లు కల్పించాలని కోరుతూ పాటలతో అమ్మవారిని కొలుస్తూ విఘ్నేశ్వరుని వద్ద కుంకుమ పూజ నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కేతావత్ హనుమ నాయక్, వాంకునవత్ లిమ్యా నాయక్, కేతావత్ వనిపాల్ ,రాధాకృష్ణ, కేతవత్ మున్నా, వాంకునావత్ తౌర్య, నూతనగంటి రామలింగం, సముద్రాల శ్రీనివాస్, వెంకటయ్య ,ఈశ్వరయ్య, హరిలాల్ ,సుభాష్ ,మకట్లాల్, ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్‌లో వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు




నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వార్డు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూర్యాపేట 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. 45 వ వార్డులో వాసవి కాలని మరియు బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద శుక్రవారం నాడు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు వచ్చే సంవత్సరం మట్టి విగ్రహాలు పెట్టాలని, భారీ వినాయకులకు బదులుగా చిన్న చిన్న వినాయకులకే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో వార్డుకు చెందిన మహిళలు, పిల్లలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న మహిళలకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ వాయినాలు అందజేశారు. అనంతరం భక్తులకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్, బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ దంపతలు, కుక్కడపు భిక్షం, సందీప్, వెంకటేష్, కళ్యాణ్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత్, ఓంకార్, మహేష్, రుషి, శివ, వినయ్, రాకేష్, చింటు, భాను, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగిలేటి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన టీవైజెస్ సభ్యులు

**టీ వై జెఎఫ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చేస్తామని మంత్రి హామీ**






నీలగిరి వార్తా/ సెప్టెంబర్ 13 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

టీ. వై. జె. ఎఫ్ యూనియన్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చూస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు అన్నారని టీ. వై. జె. ఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు గజ్జలజీవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొమ్మటి సాంబయ్య తో కలిసి టీ. వై. జె. ఎఫ యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. టీ. వై. జె. ఎఫ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు సూచన మేరకు మంత్రిని కలిసి టి. వై. జె. ఎఫ్ యూనియన్ జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఈ సందర్భంగా జీవన్ తెలిపారు. అనంతరం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి దోహదపడతామని తెలిపారని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరుకొండ రాము**



దేవరకొండ నీలగిరి వార్త

జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుంటూ వాటిని తక్షణమే అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కి కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ (కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్) అధ్యక్షుడు ఏరుకొండ రాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాల కాలంగా పేరుకుపోయిన జర్నలిస్టుల సమస్యలను ఇటీవల ముఖ్యమంత్రి పరిష్కారం చేసి 1100 మంది జర్నలిస్టులకు ప్లాట్లు పంపిణీ చేసిన ఘనత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీకి పది కోట్ల రూపాయలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పనిచేస్తున్న మన తెలుగు జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ,హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇండ్లు వంటివి తక్షణమే పరిష్కారం అయ్యేలా చొరవ చూపడం అభినందనీయం అన్నారు .తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అతి సన్నిహితులు కావడంతో తెలంగాణ రాష్ట్రంలో మండల స్థాయి విలేకరులకు కూడా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .అర్హులైన మండల స్థాయి జర్నలిస్టులకు కూడా ఇండ్ల స్థలాలు, ఇండ్లు హెల్త్ కార్డులు,పిల్లలకు ఉచిత విద్య వంటివి మంజూరు చేయాలన్నారు .గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులందరికీ న్యాయం జరుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జర్నలిజం వ్యవస్థను ప్రక్షాళన చేసి అర్హులైన వారికి న్యాయం చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. దీంతో నకిలీ జర్నలిస్టుల సమస్య తొలగిపోతుందని ఆయన అన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిమజ్జనం రోజున వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని సూరి మొబైల్స్ నిర్వాహకులు నర్సింగ్ సూరి అన్నారు. సూర్యాపేట తొమ్మిదవ వార్డు ఎన్టీఆర్ నగర్ లో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం నాడు సూరి మొబైల్స్ నిర్వాహకులు నర్సింగ్ నాగయ్య, నర్సింగ్ సూరి, నర్సింగ్ మహేష్, నర్సింగ్ హరీష్ లు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లింగం అమర్, తాలారి రాజేష్, వెంపటి రాజేంద్ర బాబు, లక్కపాక కృష్ణ, కంచర్ల సందీప్, కంచర్ల శివ, ఉమేష్, మేడం వినోద్, మురళి, తీగల రాజు, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనా కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**కోదాడ మాజీ వ్యవసాయకమిటీ చైర్మన్**

**బుర్ర సుధారాణి పుల్లారెడ్డి**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 13

మునగాల:మండలపరిధిలోని నరసింహాపురం గ్రామంలో ఇందిరమ్మ బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన.గణేశ్ మండపం. వద్ద ఉన్న వినాయకవిగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమంలో. పాల్గొని.తీర్థప్రసాదాలు స్వీకరించారు తదుపరి బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, దంపతులు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ. గణేష్ నవరాత్రి ఉత్సవాలు అదేవిధంగా నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,గణేష్ నవరాత్రి ఉత్సవాలు దేశ సమగ్రతకు శాంతికి చిహ్నాలని.ఇలాంటి పండుగలు మతసామరస్యానికి ప్రతీకని రాజకీయాలకతీతంగా కుల మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతులతో సనాతన ధర్మాన్ని పాటించాలని.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు సూచించిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని. ఆ గణనాథుడి దీవెనలతోప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో. ఆనందంగా జీవించాలని అన్నారు. మొదటగా ఈ కార్యక్రమానికి విగ్రహ దాతగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుధారాణి పుల్లారెడ్డి,దంపతులను బొకేతో స్వాగతం పలికి, తదనంతరం గ్రామానికి చెందిన సామాజికఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, మరియు గణేష్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో,శాలవా,పూలమాలలతో ఘనంగాసన్మానించారు, ఈకార్యక్రమంలో గణేష్ నిర్వహణ కమిటీసభ్యులు చామకూరి వెంకటేష్, అశోక్, దాసోజు ధనుష్ సాయి,భార్గవ్ సాయి, తోకల చరణ్, పార్థు,కృపాకర్,బుద్ధి జితేందర్,చరణ్, గ్రామపెద్దలు, యువత,మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# కలకోవ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఓటర్ల జాబితా ప్రదర్శన



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 13

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలోరానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం నుండి వార్డుల వారీగా గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను ప్రచురితం చేయబడినదని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,సదరు ఓటరు జాబితాల్లో మీఓటును పరిశీలించుకోవాలనితెలిపారు,మీ ఓటు విషయమై వెల్లడించిన జాబితాలో ఏమైనా అభ్యంతరం ఉన్నచో లిఖితపూర్వకంగా సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఈనెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపుగా దరఖాస్తు చేసుకొనవలెనని సూచించారు, ఆయన ఆదేశాల మేరకు కలకోవ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా ప్రతులు వార్డుల వారిగా ఉంచినట్లు కార్యదర్శి దొంగరి సైదులు తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును తనిఖీ చేసుకోగలరని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21వ తేదీ వరకు లిఖితపూర్వకంగా వ్రాసి ఇవ్వగలరనితెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర శ్రీను,మాజీవార్డ్ మెంబర్ మునగలేటి వీరబాబు, బి.ఎల్.ఓ. బుర్రి శైలజ, ఏఎన్ఎం, నాగమణి, ఆశావర్కర్ మరియమ్మ, అంగన్వాడి ఆయా మరియమ్మ, మామిడి నాగేంద్రబాబు, పనస గోపి, గ్రామపంచాయతీ సిబ్బంది, గద్దల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# 27న జిల్లా స్థాయి యువజన పోటీలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా యువజన, క్రీడల శాఖ హెూ హెూ హ కార్యాలయం కామారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లా స్థాయి యువజన పోటీలు ఉదయం 10 గంటల నుంచి కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తామని జిల్లా యువజన, క్రీడల అధికారి జగన్నాథం తెలిపారు. సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యం(బృందం), జానపద నృత్యం (వ్యక్తిగత/ సోలో), జానపద గీతాలు ( బృందం), (వ్యక్తిగత/ సోలో), సైన్స్ మేళా, హస్తకళ, వస్త్రకళ, ఆర్గో ఉత్పత్తుల పై కళాభారతి ఆడిటోరియంలో పోటీలు ఉంటాయని చెప్పారు. కథ రచన, పెయింటింగ్,( డిక్లరేషన్/ ఎలుకేషన్), కవిత్వం పోటీలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉంటాయని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు జిల్లా యువజన, క్రీడల కార్యాలయం కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం రూమ్ నెంబర్ 223 ను సంప్రదించాలని జిల్లా యువజన క్రీడల అధికారి కె.ఎస్. జగన్నాథం వివరించారు.

## దామోదర్ రాజనర్సింహాలతో సన్మానం చేసిన విద్యుత్ శాఖ ఎల్ డి సి. ఉద్యోగి సన్మాన సత్కారం చేసిన గోనాల రాకేష్



నీలగిరి వార్త:మెదక్ ప్రతినిధి: సెప్టెంబర్ 13:

మెదక్ జిల్లా కేంద్రంలోని పట్టణానికి సంబంధించిన విద్యుత్ శాఖ ఉద్యోగి గోనెల రాకేష్ తెలంగాణ సచివాలయంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పవృక్షంతో శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం కూడా పనిచేయని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో ముందడుగు వేస్తుందని ఆయన అన్నారు. గోనెల రాకేష్ కలవడం జరిగినది.ఈ సందర్భంగా విద్యుత్ శాఖలను పాలు సమస్యలు మెదక్ పట్టణ సీనియర్ నాయకుడు శ్రీశైలం కి నామినేట్ పోస్ట్ గురించి రాతపూర్వకంగా విన్నవించడం జరిగింది. అలాగే మెదక్ పట్టణంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించడం జరిగినది ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి సన్మానం చేయడం జరిగింది.అలాగే పై విషయాలపై ఇరువురు మంత్రులు సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గోనెలరాగేష్ పాల్గొనడం జరిగింది. ఈయనతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ పట్టణంలో గంగపుత్ర సంఘం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గాదం మహేందర్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి డాక్టర్ పుట్ట మల్లికార్జున్ అన్నదానం చేస్తారని మహేందర్ తెలిపారు మరియు వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గణపతి ఆశీస్సులు ఉండాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులు ఈ యొక్క అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ పుట్ట మల్లికార్జున కు కృతజ్ఞతలు తెలిపారు.

## పదోన్నతి పొందిన రాజన్న ఆలయ ఉద్యోగులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రికార్డ్ అసిస్టెంట్ లు గా విధులు నిర్వహిస్తున్న నారాల రాజు పోల్సాని రాజు రాకేష్ గుడిపల్లి రమణ మేకల వెంకటేష్ కనకదుర్గ లకు జూనియర్ అసిస్టెంట్ గా ఈ రోజు ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి చేతుల మీదుగా పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు . ఆలయ ఏఈఓలు శ్రవణ్ శ్రీనివాస్ లతో పాటుగా పర్యవేక్షకులు పూజిత కూరగాయల శ్రీనివాస్ పురాణం వంశీ ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమంలో, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొన్నారు. కేంద్రంలో వినాయక మండపాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు చాట్ల వంశీ, పిడుగు మమత సాయిబాబా, మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, వినాయక మండపాల నిర్వాహకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చార్జింగ్ టూ వీలర్స్ షోరూం ప్రారంభం

**నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశం.**

**చార్జింగ్ మోటార్ల ద్వారా పొల్యూషన్ కంట్రోల్ అవకాశం..**

**చార్జింగ్ మోటార్ల ద్వారా ప్రతి నెల 3000 రూపాయలు ఆదా,.**

**టు వీలర్ 100 కిలోమీటర్ల వరకు వెళ్తుంది...**

**యజమాని అంగడి బాబా పత్రిక సమావేశంలో తెలిపారు.**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ఇవికేఎస్ మోటారు టూ వీలర్ బైక్లను శుక్రవారం రోజు విడుదల చేశారు. వరంగల్ నుండి వచ్చిన జనరల్ మేనేజర్ వెంకటేష్ వెంకటేష్ గౌడ్ డైరెక్టర్ సత్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు ఈ వీకే ఎలక్ట్రిక్ మోటార్స్ కే ప్రజలు మద్దతిస్తున్నారని ఇవి బ్యాట్రి చార్జింగ్ల ద్వారా నడిచే సరికొత్త డిజైన్లలో అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కస్టమర్లు చేరుకున్నారు. నాలుగు గంటలు చార్జింగ్ చేస్తే 100 కిలోమీటర్లు నడుస్తాయని అంగడి బాబా తెలిపారు. ఇది ఎలాంటి పొల్యూషన్ లేకుండా ముందు తరాల వారికి ఎంత




మేలు జరుగుతుందని జనరల్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్టమర్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి మోటార్ వెహికల్ డిస్ట్రిబ్యూటర్ అంగడి బాబా కృతజ్ఞతలు తెలిపారు.

## అస్గుల్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 9 ట్రాక్టర్లు పట్టుకున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

**బిచ్కుంద ఎస్ ఐకి అప్పగింత..**

**ట్రాక్టర్ల పై కేసులు కాకుండా ఎమ్మెల్యేతో ఒత్తిడి చేయడానికి ప్రయత్నిస్తున్న నేతలు..**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఇసుక దొంగలు పట్ట పగలు కూడా మంజీరా నదిలో దోపిడీ కి పాల్పడుతున్నారు. మంజీర నదిలో ఇసుక కొందరికి బంగారు బాతు గుడ్డుగా మారిపోయింది. రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, ఆర్టీవో శాఖ అండదండలతో బిచ్కుంద, బీర్కూర్, దామరంచ, కిష్టాపూర్, భరింగిడికి, కల్లూర్, పోతంగల్, కొడిచర్ల, మందర్న, వుంస, సాలూరా, ప్రాంతాల నుంచి కొంతమంది ఇసుక మాఫియా అక్రమ ఇసుక దందా చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం అస్గుల్ గ్రామంలో అక్రమంగా మంజీరా నది నుంచి ఇసుకను తరలిస్తున్న 9 ట్రాక్టర్లను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆపి వే బిల్లులు తనిఖీ చేయగా, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు తేలింది. ఈ విషయంలో సబ్ కలెక్టర్ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికే హైకోర్టు మంజీరా నది నుంచి ఇసుక తరలించకపోతే వారి వివరాలను తో పాటు అధికారులకు నోటీసులు జారీ అయ్యాయని ఇది తెలిసి కూడా కొంతమంది అధికారులు, పోలీస్ శాఖలో పనిచేసే అధికారుల అండదండలతో ఇసుక తరలిపోతున్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చినట్లు సబ్ కలెక్టర్ వెల్లడించారు.హాపట్టుకున్న 9 ఇసుక ట్రాక్టర్లను బిచ్కుంద ఎస్సై కి అప్పగించారు. వీటిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.హాఇసుక మాఫియాకు సహకరిస్తున్న కొంతమంది, ఎమ్మెల్యే లక్ష్మి కాంత్రావు దృష్టికి తీసుకువెళ్లి ,ట్రాక్టర్ల పై కేసులు కాకుండా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉదయం 9 ట్రాక్టర్లు పట్టుకుంటే రాత్రి 8 గంటల వరకు పట్టుకున్న స్థలంలో ఉన్నాయి. పోలీసులు వాటి కాపలా కాస్తున్నారు. వాటిని పోలీస్ స్టేషన్కు తరలించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే చేత ఒత్తిడిలు తెచ్చి కేసులు కాకుండా చూడాలని పైరవీ చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై బిచ్కుంద రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీంద్రనాథ్ వివరణ కోరగా సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశం మేరకు ఎస్సై ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నారని. వాటిని రెవెన్యూ శాఖ పోలీస్ శాఖకు అప్పగించినట్లు తెలిపారు.

## బిబిపేట్ మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి మండల్ బిబిపేట్ లో ఆల్ ఈజ్ వెల్ యూత్ యూత్ ముద్రాజ్ అసోసియేషన్స్ సభ్యులు 8:30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం ఉన్నందున గ్రామస్తులు ముదిరాజ్ పై మెరిస్కుల వద్ద అన్నదాన కార్యక్రమం జరిగినది. మహిళలు అన్నదాన కార్యక్రమానికి 3000 పైచిలుకు భక్తులు రావడంతో వినాయక మండపానికి మంగళహారతుతో మహిళలు పెద్ద ఎత్తున పూజలు చేసి వినాయకునికి తీపి వంటలతో ప్రసాదం పూజలు నిర్వహించారు. అన్నదానం ఎనిమిది గంటల 30 నిమిషాలకు ఈరోజు సాయంత్రం వినాయకుని మండపంలో అన్నదాన కార్యక్రమం పెట్టడం జరిగింది.

## విలసాగర్ అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్ వారోత్సవాలు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బోయినీపల్లి మండలం లోని విలసాగర్ కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు నిర్వహించారు పోషక వార్షికోత్సవాల భాగంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రక్తహీనత గురించి వివరించడం జరిగినది పండ్లు పాలు పోషణ పదార్థాలు తాజా కురగాయాలు తీసుకోవాలని తెలిపారు అంగన్వాడి కేంద్రాలు కేవలం పోషకాహారం మాత్రమే ఇచ్చే కేంద్రాలు కాదని ఇక్కడ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు కూడా సిలబస్ ఆధారంగా చెప్పడం జరుగుతుందని తల్లులకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మూడు నుండి ఆరుసంవత్సరాల పిల్లలని అంగన్వాడికి పంపాలని తల్లులను ప్రోత్సహించడం జరిగినది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శైలజ రాజేశ్వరి లక్ష్మీబాయి కవిత వజ్రమ్మ పిల్లతల్లులు గర్భిణీ స్త్రీలు ఆయాలు పిల్లలు పాల్గొన్నారు.

## మర్కల్ గ్రామంలో హిందు దళ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామంలో హిందూధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ ఎస్సై రంజిత్ కుమార్ హాజరయ్యారు. హిందూ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు తండొప తండాలుగా వచ్చి అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంపత్ గౌడ్ రాంరెడ్డి నవీన్ సుజిత్ చంద్రం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరకపూడి గాంధీ వెంటనే రాజీనామా చేసి నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**డిమాండ్ చేసిన బిబిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కొండాపూర్ మసీదు బండ పార్టీ కార్యాలయంలో గత రెండు రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ , బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాజకీయ లబ్ది కోసం ఆడుతున్న హైడ్రామా మీద రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ సమక్షంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ,బి.ఆర్.ఎస్ రెండు ఒక్కటే నని డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో దిట్ట అని దుయ్యబట్టారు, గాంధీ అని పేరు పెట్టుకుని ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని , విశ్వాసాన్ని తుంగలో తొక్కుతూ అధికారమే పరమావధిగా, అభివృద్ధి అనే సాకుతూ పలుమార్లు పార్టీలు మారుతున్న ఎమ్మెల్యే గా పేరుగాంచారని, మీరు కాంగ్రెస్ పార్టీలోకి మారారని ప్రజలందరికీ తెలుసు,ప్రతిపక్ష హోదా లో ఉన్న వారికి కల్పించే ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్ పదవి మీ లాంటి నిబద్ధత లేని, ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని తుంగలోకి తొక్కే వారికి కాంగ్రెస్ పార్టీ కేటాయించడం ,దానిని సమర్ధించేందుకు అధికార పార్టీ పడుతున్న పాట్లు ఎంతవరకు సమంజసం అని అన్నారు, ప్రశాంతంగా ఉన్న శేరిలింగంపల్లిలో చేసిన తప్పును తప్పుదోవ పట్టించేందుకు ఒక రౌడీలా , గూండాగిరి చేస్తూ ప్రజాప్రతినిధి ఇళ్లపై దాడికి దిగి, అసభ్య పదజాలంతో దుషణలకు దిగి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరించిన తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు, గత పదేళ్ల పాలనలో కేసీఆర్ తమ మనుగడకు ముప్పు పొంచినప్పుడల్లా.. ఒక సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు మరో సమస్యను తెరపైకి తీసుకురావడం,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్, బీఆర్ఎస్ అడుగుజాడల్లో నడుస్తూ డ్రామాలు కొనసాగిస్తోంది,కేవలం అధికారమే లక్ష్యంగా రాజకీయ ప్రతీకారమే ఆలోచనగా ఫక్తు రాజకీయాలను నడుపుతూ తెలంగాణ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాయి, నాడు కేసీఆర్ పాలనలో అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాల పేరుతో కూల్చుడు చర్యలకు దిగింది.. అయితే, అసలు అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో విఫలమైంది,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గత కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే హైడ్రా పేరుతో కూల్చివేతల కార్యక్రమానికి రేవంత్ సర్కారు హైడ్రామా చేస్తోంది,తమది ప్రజా పాలన అని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల ఊసెత్తదు. గ్యారెంటీలను గ్యారెంటీగా ఎప్పుడు అమలు చేస్తుందో చెప్పదు,ప్రతిసారీ పరిస్థితులకు సంబంధం లేని, సమస్యలకు ముడిపడని విషయాలను తీసుకొచ్చి నానాయాగీ చేయడం, విజయవంతంగా దానిని పక్కదారి పట్టించి జవాబు చెప్పకుండా బయటపడి ఊపిరి పీల్చుకోవడం.. ఇదే కాంగ్రెస్ తంతు,తరచూ ఒక కొత్త నాటకానికి తెరలేపి, జనాన్ని మెప్పించాలని విఫలయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడ, ప్రజా సమస్యలు పరిష్కరించలేక, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక, పార్టీ హైడ్రా, ఫిరాయింపుల రభస సృష్టించి పాలనా వైఫల్యాలు కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు,తొమ్మిది నెలలుగా హామీలను అమలు చేయలేక రోజుకో కొత్త రాజకీయ నాటకానికి తెరదీస్తూ, హైడ్రా పేరుతో కొంతమంది పెద్దలు, ప్రత్యర్థి నాయకుల నిర్మాణాలు కూల్చుతూ, విపరీత ధోరణిలో ఆరోపణలు, ప్రత్యారోపణలకే పరిమితమవుతూ, ప్రజలను మభ్యపెట్టడమే తన పంథాను కొనసాగిస్తోంది, రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ సక్రమంగా అమలుచేయలేదు. ఆంక్షల పేరుతో లక్షలాది మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టారు. రైత భరోసా అమలు చేయలేదు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా తిప్పలపెడుతున్నారు. పైగా రైతుల నుంచి వ్యతిరేకత రాగానే హైడ్రామా మొదలుపెట్టారని, 6 గ్యారంటీలు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రోజుకో కొత్త డ్రామా, రోజుకో కొత్త వేషాన్ని తెరపైకి తీసుకురావడం కాంగ్రెస్–బీఆర్ఎస్ బంధాన్ని మరోసారి నిరూపిస్తోంది,ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజాభ్యుదయానికి



ఉపయోగించకుండా రాజకీయ స్వప్రయోజనాలకు, వేధింపులకు, సాధింపులకు ఉపయోగించాలని చూస్తే ప్రజలు క్షమించరు.ప్రజల ఓట్లతో గెలిచి, ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఇద్దరు ప్రజాప్రతినిధులు హద్దులు దాటి, కుసంస్కారంగా విమర్శలు చేసుకోవడం సమాజానికి అవమానం,ఇటువంటి వారిని ఎన్నుకున్నందుకు ప్రజలు అసహ్యించుకుంటున్నారు, రాజకీయాల్లో ప్రతిసారి నాటకాలకు ఓట్లు పడుతాయనుకోవడం, ప్రజలు నమ్ముతారనుకోవడం భ్రమే.. అటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం.

అధికార పార్టీ ప్రజాసమస్యలను సామరస్యంగా పరిష్కరించడంపై, అభివృద్ధి పథకాలపై దృష్టి పెట్టి ప్రజల మెప్పు పొందాలి,ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజామద్దతుతో పోరాడాలి. సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి. అంతేకాని ఇటువంటి సంస్కృతి సరికాదని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగులు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు , కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ ,అరుణ్ కుమార్ బి జె వై ఎం వేణుగోపాల్ యాదవ్ అధికార ప్రతినిధి,కేశవ్ ,నరసింహ చారి, ఆంజనేయులు సాగర్, కె.పద్మ, వరలక్ష్మి, రేణుక, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి ,సురేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కొండ విజయ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సందర్భంగా మాట్లాడుతూ కొండ విజయ్ హెూప్ ఫౌండేషన్ స్థాపించి ఎంతో మంది పేదలకు సేవలు అందిస్తున్న గొప్ప వ్యక్తి అని అన్నారు పుట్టినరోజు రక్తదాన శిబిరాలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతినిత్యం నిరుపేదలకు అండగా నిలుస్తున్న కొండ విజయకి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాయుడు, ఎన్ ఎన్ రెడ్డి టైలర్ ప్రోప్రైటర్ కుశలసింహారెడ్డి, బీసీ నాయకులు ఎస్ హరికృష్ణ చారి, ఎండి ఆసిఫ్, మరెందరో ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని కొండ విజయకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



శుక్రవారం ఛాంబర్ నుండి టే లి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికారులకు సూచించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించేదుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేడుకలు నిర్వహనకనుగునంగా వేదిక, సిట్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి ఇ ఓ కు సూచించారు. ఈ టేలి కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దీప్తి శ్రీ నగర్ లో నడి రోడ్డు పై భారీగా కుంగిన గుంత




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ నడి రోడ్డు పై శుక్రవారం నాడు పది అడుగుల మేర భారీ గుంత ఏర్పడడంతో రాక పోకలకు తీవ్ర అంతరాయం కలిగింది కుంగిన గుంత దగ్గరలోనే డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ ఉండడంతో మరమ్మత్తు పనులు చేయటానికి జిహెచ్ఎంసి సిబ్బందికి ఆటంకం కలుగుతుంది

**స్థానికుల ఆరోపణ**

అసలే వర్షాకాలం ఈ రోడ్లు ఇలా కుంగతూ ఉన్నాయంటే అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, ఇదే అదనుగా కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేస్తున్నారని డబ్బులకు ఆశపడి తూ తూ మంత్రంగా రోడ్లు పూర్తి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని చోట్లా తిరుగుతూ పర్యవేక్షణ చేయాలని కోరుతున్నారు.

## విఘ్నేశ్వరుని పూజలో పాల్గొన్న మల్ రెడ్డి రామ్ రెడ్డి





ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు13)

వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ప్రతిష్ఠించిన వివిధ వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దుల వెంకటేష్ యాదవ్, చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు పన్యాల జైపాల్ రెడ్డి, ఈపూరి బద్రినాథ్, తోకటి కిరణ్, గణేష్, యుగంధర్ పాల్గొన్నారు.

## రవీందర్ యాదవ్‌కు గవర్నర్ ప్రశంసలు

**సేవా కార్యక్రమాలపై జిష్ణుదేవ్ వర్మ ఆరా**

**భవిష్యత్‌లో తాను సైతం పాల్గొంటానని హామీ**

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సన్మానించిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరివార్త

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శేరిలింగంపల్లి భారాస సీనియర్ నేత, తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ ఛైర్మన్, తెలంగాణ యూత్ ఐకాన్ అవార్డు గ్రహిత రవీందర్ యాదవ్ ను ప్రశంసించారు. తెలంగాణ సోషియా కల్చరల్ అకాడమీ తరుపున ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్ లో నిర్వహించబోయే సేవా కార్యక్రమాలకు తాను కూడా పాల్గొంటానని రవీందర్ యాదవ్ కు హామీ ఇచ్చారు. శుక్రవారం సోమాజిగూడలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పేద వారికి తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ కు వివరించారు. గవర్నర్ సైతం ఆసక్తిగా సేవా కార్యక్రమాలను, పేదలకు చేస్తున్న మంచిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరింత ఎక్కువగా నిర్వహించాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని, వారికి రవీందర్ యాదవ్ ఆదర్శంగా నిలుస్తున్నారంటూ కితాబిచ్చారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తి తనకు సైతం ఉంటుందన్నారు. రవీందర్ యాదవ్ కు మంచి భవిష్యత్ ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు.

## అహంభావంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**హైదరాబాద్ అభివృద్ధి అందరి సహకారంతోనే సాధ్యం**

**శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ప్రాంతీయ భేదాలు తీసుకువచ్చి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీసే కుట్ర చేస్తున్న ఎమ్మెల్యేలు, దయచేసి ప్రజా సమస్యలపై పోరాడండి కానీ ఇలా చిల్లర రాజకీయాలు చేయవద్దు అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి గ గత ప్రభుత్వం చేసిన 7లక్షల కోట్ల అప్పును తీరుస్తునే,రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి సహరించాలి కానీ,సొంత ఇమేజ్ పెంచుకోవడానికి ఇలాంటి కించపరిచే మాటలు మాట్లాడం చాలా సిగ్గు చేటు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏనాడు ఇలాంటి సంఘటలను చూడలేదు అని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఉన్న శాంతి భద్రతల గురించి ఎప్పుడైనా మాట్లాడారా అని అడిగారు.ప్రాంతీయ భేదాలు తీసుకువచ్చి ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడడం సబబు కాదని,ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు,అందరి సహకారంతోనే ఈరోజు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని సొంతం చేసుకుందని, మహిళలను అవమానిస్తూ,సంఘ విద్రోహ శక్తిగా మారుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తక్షణమే రాష్ట్ర ప్రజలకు,మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీని రెండు దఫాలు గెలిపిస్తే,తెలంగాణ ప్రజలను ఆగం చేసి,దోచుకు తిన్నారు.మీ అహంకారాన్ని అణచివేయడానికి కాంగ్రెస్‌పార్టీకిప్రజలుఅధికారాన్ని ఇచ్చారని గుర్తుచేశారు.అధికారం పోతే ఇంత దిగిజరిపో వాలా, మీ ఓటమిని అంగీకరించకుండా ఇంకెన్నాళ్ళు ఈ నాటకాలు, ఇకనైనా ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, ప్రజలు ఏర్పరుచుకున్న ప్రజా ప్రభుత్వం పై బురద జల్లడం మానేసి,మీరు చేసిన తప్పులకి ప్రాయశ్చిత్తంచేసుకోండి అని తెలిపారు.ఏమేం తప్పులు చేశారో తెలుసుకుని సరి దిద్దు కోవాలి కానీ. మీ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, మి మ్మల్ని మీరు సమర్థించుకోవడానికి ఇలాంటి కారణాలు చెప్పి దుష్ప్రచారంచేయడంనిజంగాహాస్యాస్పదంఅని అన్నారు.

## సమయానుకూలంగా నడవని బస్సులు

**-పాఠశాలకు చేరుకోవడంలో నానా అవస్థలు పడుతున్న ఉపాధ్యాయులు.**

**-సమయానికి కాలేజీలకు స్కూళ్లకు చేరని విద్యార్థులు.**

**-పలుమార్లు చెప్పిన ఉలుకు లేదు పలుకు లేదు.**

**-నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నా డిపో మేనేజర్ సంబంధిత అధికారులు.**

**-సమయానికి లంగా బస్సులో నడిపించాలని పలువురు ఉపాధ్యాయుల డిమాండ్.**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి




ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళవలసిన ఉపాధ్యాయులు సమయానుకూలంగా వెళదామంటే బస్సుల ఆలస్యం వల్ల వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నామని పలువురు ఉపాధ్యాయులు ఆరోపించారు. చదువుకుందామని కాలేజీకి వెళ్దామంటే సమయానికి లంగా బస్సులు లేక సమయానికి కాలేజీలకు స్కూల్ లోకి చేరే లేక తరగతి గదులను కోల్పోతున్నామని పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. బస్సులు సమయానికి వస్తే ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు సరైన బోధన అందించడానికి అవకాశం ఉంటుందని పలు ఉపాధ్యాయులు బస్సులు సమయానికి రాకపోవడంతో బస్సుల యొక్క ఆలోచనలు పెరిగి రాకపోకలకు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని పలు ఉపాధ్యాయులు ఆరోపించారు. ఈ విషయమై పరిగి డిపో మేనేజర్‌కు పలుమార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లు ఉంటునారే తప్ప సమస్యను పరిష్కరించడంలో విఫలం అవుతున్నారని చిరు వ్యాపారస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.గత 15 రోజులుగా పరిగి బస్సు బస్టాండ్ నుండి మహబూబ్ నగర్ వెళ్లే రూటులో సమయానికి బస్సులు రాక ఉద్యోగస్తులకు విద్యార్థులకు చాలా కష్టంగా మారిందని పలుమార్లు డిపో మేనేజర్ దగ్గర వెళ్లి విన్నవించుకున్న ఎలాంటి సమాధానం లేకుండా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా పరిగి నుండి మహబూబ్నగర్ వెళ్లే దారిలో ఉన్నటువంటి గ్రామాలకు ఉదయాన్నే స్కూలుకు వెళ్లే ఉపాధ్యాయులకు టైంకు వెళ్దామంటే బస్సులు లేక ఎన్నో ఇబ్బందుల గురవుతున్నామని ఉద్యోగస్తులు విద్యార్థులు పేర్కొన్నారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ స్పందించి ఉదయం 6 గంటల నుండి మహబూబ్నగర్ కు వెళ్లే బస్సులను వెంటనే నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ఉద్యోగస్తులు డిపో మేనేజర్ ని కోరడం జరిగిందని పేర్కొన్నారు. పరిగి బస్టాండ్ నుండి మహబూబ్నగర్ కు దాదాపు 40 నుంచి 50 మంది వరకు ప్రతిరోజు ప్రయాణం చేస్తారని ఇందులో చదువుకునే విద్యార్థులు చిరు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు ఎంతోమంది ఉంటారని బస్సులు రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే డిపో మేనేజర్ తో పై అధికారులు మాట్లాడి సమయానికి బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## హయత్ నగర్ కోర్టులో పూజలు వైభవం.. ఘనంగా గణపయ్య నిమజ్జనం





హయత్ నగర్ నీలగిరి వార్ (సెప్టెంబరు 13)

హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్ లా, హ్యూమన్ రైట్స్ , ఆర్టీఐ డిపార్ట్‌మెంట్ బొడ్డు బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా నెలకొల్పిన గణేశుడు ఆరు రోజుల పాటు భక్తుల చేత విశేషంగా పూజలు అందుకుని గురువారం రాత్రి గంగమ్మ చెంతకు చేరుకున్నాడు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు భక్తులు కోసం అన్నవితరణ, లడ్డు వేలం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14వ,మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సల్మా ఫాతిమా, 7వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సాంకేత్ మిత్ర, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కుంచ సునీల్ గౌడ్ , తెలంగాణ న్యాయవాదుల పరిస్పర సహకార సంఘం అధ్యక్షులు పిల్లరిశెట్టి శ్రీనాథ్, తెలంగాణ ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్స్, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లన్నగారి కొండల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గుళగారి కృష్ణ రంగారెడ్డి పూర్వ అధ్యక్షులు మట్టపల్లి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు పొథెధార్ రాజేశ్వర్రావు ,బద్దం శివకుమార్ గౌడ్ ,తిప్పరెడ్డి పుల్లారెడ్డి , పీతం ప్రదీప్, నర్సింగజు నరేష్ , జిల్లా రమణా రావు , పొన్నం రవీందర్ యాదవ్, మోడెమ్ ప్రభాకర్ గౌడ్ గుండు సుధారాణి ,హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆంకూరి రవి, హయత్ నగర్ కోర్టు సూపరింటెండెంట్ దార రాములు,శారదా,నాజర్ లక్ష్మి నరసింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్, ట్రెజరర్ తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ బండి నరేష్, లైబ్రేరియన్ మేకల సతీష్, గేమ్స్ సెక్రెటరీ మసీదు శివకుమార్, లేడీ రిప్రజెంటివ్ తూము సరిత, కార్యవర్గ సభ్యులు పొట్లపల్లి యాదయ్య గౌడ్, తూమ్ నాగిరెడ్డి, వేదం సాయికృష్ణ, సోమపంగు రాజేష్, సునగంటి జయసుధ, అద్దంకి ప్రియ మాధురి, సీనియర్, జూనియర్ మరియు మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మీడియా సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేసినారు.

## వేలం పాటలో వినాయకుని లడ్డును దక్కించుకున్న కైతాపురం జితేందర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హాఫీజ్ పేట్ గ్రామం, కుమ్మర బస్తీ శ్రీ వినాయక ఉత్సవ కమిటీ, కుమ్మర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయకుని ( పెద్ద ) లడ్డును వేలంపాటలో రూ: 97,000/- కు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి అర్బన్ కైతాపురం జితేందర్ దక్కించుకున్నారు.

శ్రీ వినాయకుని (చిన్న) లడ్డును వేలంపాటలో రూ 21,000/- కు, కైతాపురం రవితేజ దక్కించుకున్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



మాజీ మంత్రి హరీష్ రావు కౌశిక్ రెడ్డి ఇంటి పై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాదులో నిరసన కోసం పార్టీ కార్యకర్తలు అందరూ హైదరాబాద్ రావాలనే పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టు చేశారు. నవాబుపేట్ మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులను నవాబుపేట్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించినందుకు ఈ అక్రమ అరెస్టులు చేయించడం సరైనది కాదని వారు పేర్కొన్నారు. ఈ అక్రమ అరెస్టుల వలన ఎంతకాలం అడ్డుకుంటారు ప్రశ్నించే గొంతును నలిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల పక్షంగా నిలబడుతుందన్నారు.

## సాయి సిద్ధార్థ కాలనీలో భూగర్భ డ్రైనేజి పనుల పరిశీలన

హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు13):

హయత్ నగర్ డివిజన్ లోని సాయి సిద్ధార్థ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజి పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు కాలంలో కాలనీ వాసులకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నూతన పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఈ పర్యవేక్షణలో జలమండలి మేనేజర్ రాజు, అసిస్టెంట్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



